ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUEADAY 2ND SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 157 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 157 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బీఆర్ఎస్ పని ఇక అయిపోయినట్టే

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



## హరీశ్ రావు, సంతోష్ తనపై

# కుట్రలు చేసారు

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ :**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మాజీ మంత్రి హరీశ్ రావు మరియు మాజీ ఎంపీ సంతోష్ తమపై రాజకీయ కుట్రలు పన్నారని ఆమె ఆరోపించారు. ఆ కుట్రల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపిస్తూ, వారంతా కలిసి లోపాయికారి ఒప్పందంతో పనిచేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

కాళేశ్వరం అంశంలో హరీశ్ రావు బాధ్యతేంటని ప్రశ్న

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రతిపక్షాల విమర్శలపై స్పందించిన కవిత, ఒక చిన్న భాగం కుంగిపోయినందునే మొత్తం ప్రాజెక్టుపై అనవసరమైన ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఇరిగేషన్ శాఖను ఐదేళ్ల పాటు నడిపిన హరీశ్ రావు ఈ లోపాలకు బాధ్యత వహించకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. మేఘా ఇంజినీరింగ్, హరీశ్ రావు, సంతోష్ కలిసి వ్యవహరించడంతోనే కేసీఆర్‌కు చెడ్డ పేరు వచ్చిందని అన్నారు.

సీబీఐ దర్యాప్తుపై బాధ

తండ్రి కేసీఆర్ పై సీబీఐ దర్యాప్తు ఆదేశించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన కవిత, ఇది తాను కుమార్తెగా ఎంతో బాధపడే అంశమని వ్యాఖ్యానించారు. "పార్టీ



## కేసీఆర్ కుటుంబంలో

## మూడు ముక్కలాట

# ఫైనల్‌కు

### టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్

### దోచుకున్న డబ్బులో వాటా ఇవ్వలేదనే కవిత ఆవేదన: చామల



**హైదరాబాద్, సెప్టెంబరు 1 :**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ.. కేసీఆర్ కుమార్తె కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని స్పష్టమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేషగౌడ్ పేర్కొన్నారు. తప్పు చేసింది కేసీఆరా, హరీశ్‌రావా అన్నది తమకు అనవసరమని, స్కాం జరిగిందన్నది స్పష్టమైందన్నారు. ఇందులో కేసీఆర్ వాటా, హరీశ్‌రావు వాటా ఎంతన్నది తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కు చేరిందన్నారు. సీఎం రేవంత్‌పై కవిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కాళేశ్వరం నిర్మాణంలో తప్పు చేయలేదంటున్న

## కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం

# కీలక నిర్ణయం

**హైదరాబాద్ :**

తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టులో చోటుచేసుకున్న అనియమాలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన చర్యలు ప్రారంభించింది. ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణకు అప్పగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో సంచలన ప్రకటన చేశారు.

సభ ఏకగ్రీవ తీర్మానం దర్యాప్తుకు దారి

ప్రాజెక్టులో చోటుచేసుకున్న అనేక అనైతిక చర్యలపై రాష్ట్ర శాసనసభలో తొమ్మిదిన్నర గంటలపాటు సుదీర్ఘ చర్చ జరగగా, చివరగా ఈ కేసును సీబీఐ కి అప్పగించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం అభిప్రాయపడింది. దీనిపై శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.



## ప్రభుత్వ టీచర్లకు టెట్ గండం

### రెండేళ్లలో అర్హత సాధించకుంటే ఇంటికే :సుప్రీం తీర్పు..

### రాష్ట్రంలో 30వేల మంది ఉపాధ్యాయులపై ప్రభావం

**హైదరాబాద్, సెప్టెంబరు 1 :**


ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియామకం కావాలంటేనే కాదు.. ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ సర్వీసులో కొనసాగాలన్నా.. పదోన్నతులు పొందాలన్నా.. ఇక ఉపాధ్యాయ అర్హతా పరీక్ష (టెట్) తప్పనిసరి. దీనికి సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ప్రభుత్వోపాధ్యాయులుగా కనీసం ఐదేళ్లు సర్వీసు ఉన్నవారంతా టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాల్సిందే అని స్పష్టం చేసింది. ఇందుకోసం రెండేళ్ల గడువు విధించింది. అర్హత సాధించని వారు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొంది.



## భారత్ చాలా ఆలస్యం చేసేసింది..!

### డొనాల్డ్ ట్రంప్ కొత్త వాదన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాల విషయంలో భారత్‌ను టార్గెట్‌గా చేసుకున్నారు. భారత్‌తో ఏకపక్ష సంబంధం ఉందని ఆయన అన్నారు. భారత్ మాపై అధిక సుంకాలను విధించింది, అది కూడా ఇతర దేశాల కంటే ఎక్కువ



## కేసీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో

# దొరకని ఊరట

**హైదరాబాద్, సెప్టెంబరు 1 :**

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి హరీశ్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణను ఆపాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తమపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అడ్డుకోవాలని వారు ఈ పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. అయితే, హైకోర్టు ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టడానికి, లేదా ఎలాంటి తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయడానికి నిరాకరించింది.



# హరీశ్ రావు, సంతోష్ తనపై కుట్రలు చేసారు

ఉండకపోయినా పరవాలేదు, కానీ ఇది నా తండ్రి పరువు విషయం," అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను రాసిన లేఖ బయటకు వచ్చినప్పటికీ ఎవరి పేర్లను బయటపెట్టలేదని తెలిపారు.

కేసీఆర్ మీద అన్యాయం %–% తాను ఎందుకు స్పందించాల్సి వచ్చిందన్న కవిత
కేసీఆర్ ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తే, ఆయన చుట్టూ ఉన్న కొందరు మాత్రం తమ స్వలాభం కోసం వ్యవహరించారని ఆరోపించారు. నిన్నటి దాకా ఆయనపై ఎన్నో విమర్శలు వస్తున్నా, ఒక్క నాయకుడు కూడా ఆయనకు మద్దతుగా మాట్లాడలేదని ఆమె అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇది పార్టీలో ఉన్న విభేదాలను స్పష్టంగా చూపిస్తోందని పరోక్షంగా చెప్పుకొచ్చారు.

బీసీ రిజర్వేషన్లు %–% బీహార్ కోసం తెలంగాణ బిడ్డల బలి
బీసీ రిజర్వేషన్లపై బిల్లు తెచ్చినా, దానిపై సుప్రీంకోర్టు వరకు పోరాటం చేయకపోవడాన్ని కవిత గట్టిగా ప్రశ్నించారు. "తెలంగాణ బీసీ బిడ్డలను బీహార్ రాజకీయాల కోసం బలిగా మారుస్తున్నారని" ఆమె తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రానికి అన్యాయం చేయడమేనని ఆమె పేర్కొన్నారు.

కేసీఆర్ పై ఎలాంటి దర్యాప్తు వచ్చినా ఆయన నిర్దోషి అని నమ్మకం
చివరగా, సీబీఐ కాకపోయినా ఇతర దర్యాప్తు సంస్థలు కేసీఆర్‌పై విచారణ జరిపినా, ఆయన ఎంత స్వచ్ఛమైన నాయకుడో దేశానికి తెలిసే రోజు వస్తుందని కవిత ధీమా వ్యక్తం చేశారు. "కేసీఆర్ హిమాలయ పర్వతంలాంటి నాయకుడు. ఎటువంటి మచ్చ పడకుండా బయటపడతారు" అని నమ్మకంతో అన్నారు.

## విపత్తు నిర్వహణ నిధుల క్రింద చేపట్టిన పనులు వివరాల సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

### సీఎం రేవంత్ రెడ్డి
### డిజాస్టర్ ఫండ్ యూసిలు సమర్పించాలి
### భారీ వర్షాలు, వరద నష్టం, సహాయంపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**ఖమ్మం జిల్లా, సెప్టెంబర్ 01**

భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, విపత్తు నిర్వహణ నిధుల క్రింద చేపట్టిన పనులు వివరాలతో కూడిన సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
భారీ వర్షాలు, వరద నష్టం, సహాయంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దనసరి అనసూయ (సీతక్క), కోమటి రెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు లతో కలిసి, హైదరాబాద్ నుండి సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు, పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల యూసీలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 720 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు, 11 కోట్ల విలువ గల జాతీయ రహదారులు, 374 కోట్ల విలువ గల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు దెబ్బతిన్నాయని అన్నారు. భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు మాట్లాడుతూలి ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో 4124 కోట్ల రూపాయల వరకు నష్టం సంభవించిందని అన్నారు.
ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఎస్ఈ ఇరిగేషన్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, సిపిఓ శ్రీనివాస్, ఎన్డీఆర్ఎఫ్,, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాని మోదీపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ ఓట్ల చోరీ చేయాలనే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ముట్టడించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

పాట్నాలో 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో వ్యాఖ్యలు
బీహార్‌లో విపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో ఖర్గే ప్రసంగించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, "ప్రధాని మోదీకి చోరీ చేయడం ఒక అలవాటుగా మారింది. ఓట్లను, ప్రజాధనాన్ని దోచుకోవడంలో ఆయనకు అనుభవం ఉంది" అని విమర్శించారు.
అమిత్ షాతో కలిసి ప్రజలను అణచివేస్తున్నారు: హెచ్చరిక
ఖర్గే మాట్లాడుతూ, మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ప్రజలను అణచివేయాలనే యత్నంలో ఉన్నారని ఆరోపించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండకపోతే, బీహార్‌లో ప్రజాస్వామ్య బలహీనపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఎన్డీఏ పాలనకు తెర పడే రోజులు దగ్గరలో
ఎన్డీఏ ఆధ్వర్యంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండదని ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. త్వరలో ఏర్పడబోయే ప్రభుత్వం ప్రజలకు అనుకూలంగా, ముఖ్యంగా పేదలు, మహిళలు, దళితులు, వెనుకబడిన తరగతులకు మేలు చేసేలా ఉంటుందని చెప్పారు.

'ఓటర్ అధికార్ యాత్ర'ను అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు జరిగినప్పటికీ, బీహార్ ప్రజలు వెనక్కి తగ్గలేదని ఖర్గే ప్రశంసించారు. ప్రజల మద్దతుతో యాత్ర విజయవంతమైందని పేర్కొన్నారు.



ఇది ప్రజల చైతన్యానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు.

## రెచ్చిపోయిన హిజ్రాలు

### ఆర్‌పీఎఫ్ రైల్వే ఇన్స్‌పెక్టర్‌ను వెంటాడి కొట్టిన ట్రాన్స్ జెండర్లు!

**లక్నో, సెప్టెంబర్ 1:**
దాదాపు ప్రతి రైలులోనూ ట్రాన్స్ జెండర్లు.. ప్రయాణికుల నుంచి బలవంతం డబ్బులు వసూలు చేస్తుంటారు. ఇది ప్రతి రోజూ, ప్రతి ట్రైన్ లోనూ కనిపించే సీన్. ప్రయాణికుల నుంచి అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్నందుకు రైల్వే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటారు. తాజాగా ఓ రైల్వే అధికారి ఇదేంటని ప్రశ్నించడంతో.. ట్రాన్స్‌జెండర్లు మూకుమ్మడిగా దాడిచేసి నానాభీభత్సం సృష్టించారు. రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్‌పై పరుగెత్తించి ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌పై దాడి చేసి కొట్టారు. ఈ దారుణ ఘటన ఉత్తరప్రదేశ్‌లో ఆదివారం రాత్రి (ఆగస్ట్ 31) చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. స్టేషన్‌లోని సమీపంలోని విక్రేతలు, ఇతర ప్రయాణికులు ట్రాన్స్ జెండర్ల దాడి నుంచి బాధిత %ఖాకీ% ఇన్‌స్పెక్టర్‌ను రక్షించారు.
ఆదివారం రాత్రి సమయంలో ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఆస్ మొహమ్మద్ తన సహోద్యోగులతో కలిసి డియోరియా రైల్వే స్టేషన్‌లో అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్ రైలును తనిఖీ చేస్తున్నాడు. ట్రాన్స్‌జెండర్లు అక్రమంగా దోపిడీ చేస్తున్నట్లు కొంతమంది ప్రయాణీకులు ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. డబ్బు ఇవ్వకపోతే తమతో దారుణంగా ప్రవర్తిస్తున్నట్లు ప్రయాణికులు వాపోయారు. ప్రయాణికుల ఫిర్యాదు మేరకు ప్రయాణికుల నుంచి డబ్బు వసూలు చేయవద్దని స్టేషన్ చుట్టూ తిరుగుతున్న ట్రాన్స్‌జెండర్లకు ఇన్‌స్పెక్టర్ సూచించాడు. వీరిపై మరిన్ని ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని ఆయన వార్నింగ్ ఇచ్చాడు. దీంతో రెచ్చిపోయిన ట్రాన్స్‌జెండర్లు రైల్వే స్టేషన్‌లో గుంపుగా గుమిగూడి ప్లాట్‌ఫామ్ నంబర్ 1పై నానాయాగి చేయడం ప్రారంభించారు. ప్లాట్‌ఫాంపై రైలు కోసం వేచి ఉన్న ప్రయాణికులతో కూడ దురుసుగా ప్రవర్తించడం ప్రారంభించారు.



## కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

దోపిడీకి పాల్పడినవారికి శిక్ష తప్పదు: సీఎం రేవంత్
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కాళేశ్వరం పేరిట ప్రజాధనాన్ని దోచుకున్న వారిని శిక్షించాల్సిన అవసరం ఉందని, నిజాయితీగా, నిష్పక్షపాతంగా విచారణ జరగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు.

జస్టిస్ పీసీ కమిషన్, %చీణూూ% నివేదికల ప్రాముఖ్యత
ఈ నిర్ణయం వెనుక జస్టిస్ పీసీ కమిషన్ మరియు జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (%చీణూూ%) నివేదికలు కీలక పాత్ర పోషించాయి. ఈ నివేదికలలో ప్రాజెక్టు రూపకల్పనలో లోపాలు, నాణ్యత నియంత్రణ లోపాలు, నిర్మాణంలో చేసిన నిర్లక్ష్యం, ఆర్థిక అవకతవకలు ఇవి అన్నీ ఫిర్యాదుల స్థాయిని దాటి, క్రిమినల్ చర్యలకు అర్హమైనవిగా గుర్తించబడ్డాయని సీఎం పేర్కొన్నారు.

మేడిగడ్డ కుంగడం %–% ఘోర లోపాలకు ఉదాహరణ
ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన ఘటనపై %చీణూూ% స్పష్టమైన వ్యాఖ్యలు చేసింది. ప్లానింగ్, డిజైన్, మరియు నాణ్యత నిర్వహణలో తీవ్ర లోపాలే దీనికి కారణమని నివేదిక స్పష్టం చేసింది.

అంతర్‌రాష్ట్ర, కేంద్ర సంబంధిత అంశాల దృష్ట్యా సీబీఐ విచారణ అవసరం
కాళేశ్వరం ప్రాజెక్టులో కేంద్రం, రాష్ట్రం, అంతర్‌రాష్ట్ర సంస్థలు పాల్గొన్న నేపథ్యంలో, విచారణను సీబీఐ వంటి కేంద్ర ఏజెన్సీకి అప్పగించడం అవసరమైందని సీఎం తెలిపారు. స్పీకర్ ఆమోదంతో కేసును సీబీఐకి అప్పగించనున్నట్లు వెల్లడించారు.

## బీఆర్ఎస్ పని ఇక అయిపోయినట్టే

హైదరాబాద్, సెప్టెంబరు : బీఆర్ఎస్ పని ఇక అయిపోయినట్టేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఇంకా 15 ఏళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. కేసీఆర్ కుటుంబ గొడవల్లో తాము తలదూర్చబోమని చెప్పారు. కానీ తమ పార్టీ, తమ ముఖ్యమంత్రి గురించి మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. కవితనే కాదు ఇంకెవరు మాట్లాడినా ఊరుకోబోమని చెప్పారు. తాము కాళేశ్వరం మీద వేసిన కమిషన్ .. అందులో అవినీతి జరిగినట్లు రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. అందుకే ఆ కేసును సీబీఐకి ఇచ్చామని, దొంగ ఎవరనేది అక్కడ తేలుతుందన్నారు. ప్రజాపాలన మీద దృష్టి సారించి, సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. పదేళ్ల క్రితమే కాంగ్రెస్ వస్తే బాగుండని ప్రజలు అనుకుంటున్నారని మంత్రి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కు

బీఆర్ఎస్ నేతలు.. సీబీఐ విచారణ అనగానే ఎందుకు జంకుతున్నారని ప్రశ్నించారు. మొదటి దఫా ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే కేసీఆర్ ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, అప్పుడే కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మొదట కేటీఆర్, అనంతరం కవిత అమెరికా పర్యటనకు వెళ్లి అవగాహన కుదుర్చుకొని.. అంతర్గత కలహాలతో హరీశ్ రావును టార్గెట్ చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు.. కేసీఆర్ కుటుంబానికి కామధేనువైందన్నది కవిత వ్యాఖ్యలతో నిజమైందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని కేసీఆర్ కుటుంబసభ్యులే చెబుతున్నారన్నారు. ఈ అవినీతి వ్యవహారంలో హరీశ్‌రావు, సంతోషరావులకు సంబంధం ఉందని కవిత తేల్చి చెప్పారన్నారు. పదేళ్లపాటు దోచుకున్న డబ్బులో వాటా ఇవ్వలేదనే ఆవేదన కవితలో స్పష్టంగా కనబడుతోంద ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవకతవకలు జరిగినట్లు ఆమె చెప్పకనే చెప్పిందన్నారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను బలపరుస్తూ.. నిన్న అసెంబ్లీలో జరిగిన చర్చలను కూడా ఆమె ఆమోదించినట్లుగా మాట్లాడిందని.. దాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు.

## ప్రభుత్వ టీచర్లకు టెట్ గండం

పదవీ విరమణకు ఐదేళ్ల లోపున్న ఉపాధ్యాయులకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. అయితే, వారు కూడా పదోన్నతులు పొందాలంటే టెట్ అర్హత సాధించాల్సిందే. ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించాలనుకునే వారికి టెట్ పరీక్ష తప్పనిసరి చేస్తూ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ 2010లోనే నిబంధన విధించింది. ఉమ్మడి రాష్ట్రంలో 2012లో నిర్వహించిన డీఎస్సీ పరీక్షకు తొలిసారి టెట్ తప్పనిసరి చేశారు. ప్రస్తుత సుప్రీం తీర్పు ప్రభావం రాష్ట్రంలో 2012కు ముందు ఉద్యోగంలో చేరిన దాదాపు 30వేల మంది ఉపాధ్యాయులపై పడనుంది.

## కేసీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో దొరకని ఊరట

ల
ఈ పిటిషన్‌ను సాధారణ కేసుగానే పరిగణిస్తామని, విచారణను రేపు ఉదయం 10.30 గంటలకు చేపడతామని తెలిపింది. అప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని కోర్టు పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై సీబీఐ విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన మరుసటి రోజే ఈ పిటిషన్ దాఖలు కావడం గమనార్హం. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై సుదీర్ఘ చర్చ అనంతరం ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రమేయం ఉన్నందున సీబీఐ విచారణ సరియైనదని ప్రభుత్వం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో, రేపు జరగబోయే కోర్టు విచారణపై అందరి దృష్టి నెలకొంది.
హరీశ్ రావు హైకోర్టులో ఎందుకు పిటిషన్ వేశారు?కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణను నిలిపివేయాలని, పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ పిటిషన్ వేశారు.హైకోర్టు అత్యవసర విచారణకు అంగీకరించిందా?లేదు, హైకోర్టు అత్యవసర విచారణకు, మధ్యంతర ఉత్తర్వుల జారీకి నిరాకరించింది.

## భారత్ చాలా ఆలస్యం చేసేసింది..!

అని ట్రంప్ పేర్కొన్నారు. వారు (భారత్) మనకు భారీ మొత్తంలో వస్తువులను అమ్ముతారని, కానీ మనం వాటిని చాలా తక్కువగా అమ్ముతామని ?ట్రంప్ అన్నారు.భారత్ తన చమురు, సైనిక ఉత్పత్తులను ఎక్కువగా రష్యా నుండి కొనుగోలు చేస్తుంది, అమెరికా నుండి చాలా తక్కువ. వారు ఇప్పుడు తమ సుంకాలను పూర్తిగా తగ్గించడానికి ముందుకొచ్చారు, కానీ ఇప్పుడు చాలా ఆలస్యం అయింది. వారు సంవత్సరాల క్రితమే అలా చేసి ఉండాలి. భారతదేశం చాలా కాలం క్రితమే సుంకాలను తగ్గించి ఉండాల్సిందని ట్రంప్ అన్నారు.

కాగా భారత్‌పై ట్రంప్ విధించిన 50 శాతం సుంకం తర్వాత, రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ పుల్లని పరిస్థితి వెనుక రష్యా ఉంది. వాస్తవానికి భారతదేశం రష్యా నుండి చమురు కొనాలని అమెరికా కోరుకోవడం లేదు. ఇటీవల దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. భారతదేశం రష్యా నుండి చౌకగా చమురు కొనుగోలు చేసి దాని నుండి భారీ లాభాలను ఆర్జిస్తోందని అమెరికా చెప్పింది. దీనిపై భారతదేశం తీవ్రంగా స్పందించింది. ప్రపంచ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా రష్యా నుంచి తాము కొనుగోలు చేస్తున్నామని భారత్ తెలిపింది. రష్యన్ చమురును కొనుగోలు చేయడం ద్వారా, ప్రపంచ చమురు ధరలను స్థిరంగా ఉంచడంలో మేము సహాయపడ్డాము. అమెరికా మరియు యూరోపియన్ దేశాలు కూడా మా చర్యను ప్రశంసించాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తూనే ఉంటామని భారతదేశం తెలిపింది.

# వినాయక మండపాలను సందర్శించిన మాజీ సర్పంచ్ పడాల అజయ్.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 1, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మండలం కందునూరు పల్లి,నారాయణ పూర్, కొత్తపేట, దేవుని పల్లి, హనుమండ్ల పల్లి, కోదురుపాక, సుద్దాల, గట్టేపల్లి, గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ సందర్శించారు. గ్రామాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్ లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి విఘ్నేశ్వరుడి పూజ కార్యక్రమంలో పాల్గొని విఘ్నేశ్వరుని దీవెనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పడాల అజయ్ మాట్లాడుతూ వినాయక చవితి మన సమాజానికి ఐక్యత, శాంతి, భక్తికి చిహ్నమని, గణనాథుడి ఆశీస్సులు గ్రామాలు, కుటుంబాలు, యువతపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులను అభినందించారు. గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీలు పడాల అజయ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షులు పన్నాల రాములు, సింగిల్ విండో వైస్ చైర్మన్ దికొండ శ్రీనివాస్, డి.సి.ఎం.ఎస్.మాజీ డైరెక్టర్ జానీ, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి బంగారు బాట నిర్మించుకోండి

## ఎం ఆర్ ఎఫ్ డీలర్ పాండురంగ

భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 1/ అక్షరం న్యూస్/-విద్యార్థులు కష్టపడి చదివి బంగారు బాటను నిర్మించుకోవాలని చర్ల లోని ఎం ఆర్ ఎఫ్ టైర్స్ డీలర్ నల్లూరి పాండురంగ అన్నారు. సోమవారం నల్లూరి పుల్లయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు నల్లూరి సత్యనారాయణ, పాండురంగ, మురళి లు చర్ల లోని వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం కు రూ. 5 వేల నగదును అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన విద్యార్థుల అభ్యున్నతికి విద్యార్థి నిలయం ఏర్పాటు చేయడం అబినందనీయమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. విద్యతోనే మానవజాతి మనుగడ ముడిపడి ఉన్నదని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్థిరపడితే ఆ కుటుంబం మొత్తం స్థిరపడుతుందని పేర్కొన్నారు. మరోవైపు చర్ల లోని పూజారిగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రదానోపాధ్యాయుడు చిట్టిబోతుల వేణుగోపాల్ తన తల్లిదండ్రులు చిట్టిబోతుల లక్షి వెంకయ్యల జ్ఞాపకార్థం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు ఒకపూట బోజనం, పండ్లను అందచేసారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంత మహిళా




సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, కొమరం భీం నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యురాలు పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి





## జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు

**జనగామజిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబర్ 01:**
త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు సమన్వయంతో నమిష్టిగా పని చేసి కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన మండల కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధ్యక్షత వహించగా, మారుజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్లను స్థానిక సంస్థల ఎన్నికలలో బొంద పెట్టాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యతను చాటుతూ రెండు పార్టీలకు భవిష్యత్తులో పట్టగతులు లేకుండా చేయాలని అన్నారు. మండల పరిషత్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో అన్ని ఎంపీటీసీ స్థానాలను, సర్పంచ్లను కాంగ్రెస్ గెలుచుకునేటట్లు కార్యకర్తలు కంకణబద్ధులై అంకిత భావంతో కృషి చేయాలని, స్థానిక ఎన్నికలలో సం పూర్ణ విజయం సాధించి, గెలిచిన అభ్యర్థులను ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యతను కార్యకర్తలు నిర్వర్తించి, స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించడంలో ప్రధాన భూమిక పోషించాలని అన్నారు. అనునిత్యం పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను పెంచుతూ శాసనసభలో ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్టం సవరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడానికి కృ షి చేసినందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ (మణికంఠ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, బొనాసి క్రాంతికుమార్, మేకల నరేందర్. అయితా జయరాములు, పర్ష సిద్దేశ్, బాషుమియా, గాదె మహేందర్ రెడ్డి, నీలం యువరాజ్, తాటికొండ వెంకటేష్ యాదవ్, కావటి బాస్కర్, కొంరెల్లి, రం రోజు ఈశ్వరయ్య, కొలిపాక మల్లేష్, అబ్బాస్ మియా, అల్లిబిల్లి కృష్ణ, బాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి
- 24x7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- భారీ వర్షాలు , వరద సహాయం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -01 అక్షరం న్యూస్**

వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయం పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు,డి.సి.పి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు , పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం అధికారులకు తెలిపారు.
వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని, గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల యూసీ లను సమర్పించాలని సీఎం ఆదేశించారు.
గతంలో వరదల సమయంలో పాడైన రోడ్ల మరమ్మత్తు పనుల కు ఖర్చు చేసిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద నమోదు చేస్తూ వివరాలు అందించాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ఎకరాల పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా లభించిందని, వీటికి పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.

ఆగస్టు నెలలో కురిసిన వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 720 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్%అండ్%బి రోడ్లు, 11 కోట్ల విలువగల జాతీయ రహదారులు, 374 కోట్ల విలువగల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు దెబ్బతిన్నాయని అన్నారు.

సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు.

వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు.
లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.

వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు.
వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు.
ఉద్ధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్ల వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ,లి ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం 4124 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అన్నారు. జాతీయ రహదారి 44 కు చాలా చోట్ల పెద్ద డ్యామేజీ జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ,సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఫోటో స్టూడియోల బంద్

## – పెద్దపెల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్





**పెద్దపల్లి టౌన్ సెప్టెంబరు 1 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 2 మంగళవారం ఫోటో స్టూడియోలు, కలర్ ల్యాబ్ లు, ఫోటో ఫ్రేమ్స్ షాపులు, ఫోటో ప్రింటింగ్ అనుబంధ రంగాల సంస్థలు బంద్ పాటిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్ లు ఒక ప్రకటనలో తెలిపారు. పెరిగిన ముడి సరుకుల, ఫోటో స్టూడియోల నిర్వహణ భారం పెరిగినందున నూతన రేట్ల అమలు కొరకు జిల్లా వ్యాప్తంగా ఒక రోజు ఫోటో స్టూడియోల బంద్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఫోటోగ్రాఫర్లందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని,జిల్లా ప్రజలు బంద్ కు సహకరించాలని కోరారు.

# విడతలవారీగా యూరియా పంపిణీ.

## మండల వ్యవసాయ అధికారి వెంకన్న



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 1/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ మహబూబాబాద్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు,ఇప్పటినుంచి రైతుబంధు పోర్టల్ నుండి రెవెన్యూ గ్రామాల వారీగా రైతుల రైతులకు యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. మండలానికి యూరియా అలాట్మెంట్ అయిన తర్వాత మండల వ్యవసాయ అధికారి రెవెన్యూ గ్రామాల వారిగా సొసైటీ పరిధిలో ఉన్న, రెవెన్యూ గ్రామాలకు, విడతలవారీగా యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు.రైతుబంధు పోర్టల్ లో డౌన్లోడ్ చేసినటువంటి పట్టాదార్ పాస్బుక్ సీరియల్ నెంబర్ ఆధారంగా,జాబితా లో మొదటి సీరియల్ నెంబర్ నుంచి నుంచి చివరి సీరియల్ నెంబర్ వరకు,విడుదలవారీగా పంపిణీ కార్యక్రమం చేపడతామని మండల వ్యవసాయ అధికారి కేసముద్రం తెలిపారు.ఈ విధంగా పట్టాదార్ సీరియల్ నెంబర్ ఆధారంగా ఆ రెవెన్యూ గ్రామానికి అలాట్ అయినటువంటి రైతుల జాబితాను పంపిణీకి ముందు రోజు ఆ రెవెన్యూ గ్రామ పంచాయతీ ఆవరణలో డిస్ప్లే చేయడం జరుగుతుంది.ఆ రెవెన్యూ గ్రామంలో అలర్ట్ అయినటువంటి రైతులు తమ యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ తో తమకు కేటాయించిన ప్రాథమిక వ్యవసాయ సంఘం గాని, ప్రైవేటు డీలర్ వద్ద తమ యొక్క ఆధార్ కార్డును సమర్పించి,ఈ పాస్ మెషిన్ ద్వారా బయోమెట్రిక్ ద్వారా యూరియా పొందాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తెలిపారు.
గమనిక:రైతు సోదరులకు రెవెన్యూ గ్రామాల వారిగా పట్టాదార్ పాస్ బుక్ ఆధారంగా, ఇకనుంచి పంపిణీ కార్యక్రమం ఉంటుందని, టోకెన్ విధానం ఉండదని,యూరియా కోసం, ఇకనుంచి మండల కేంద్రానికి గాని, రైతు వేదిక వద్ద రైతులు టోకెల కోసం రావద్దని, రెవెన్యూ గ్రామాల వారిగా మాత్రమే పంపిణీ కార్యక్రమం ఉంటుంది కాబట్టిరైతు సోదరులు గమనించగలరని మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తెలిపారు. విడతలవారీగా మండలానికి యూరియా వస్తుంది కాబట్టి రైతు సోదరులు ఎవరు అధైర్ ఎప్పుడు వద్దని వారు సూచించారు.

# భక్తులకు అన్నప్రసాద వితరణ.




**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 1, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో సోమవారం గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపంలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి భక్తులతో కలిసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం, క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు తన సొంత ఖర్చులతో గణేశుడి భక్తులకు, క్లబ్ ప్రతినిధులతో కలిసి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు జిల్లా 320జి జి.ఈ.టి కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, ఎరబెల్లి సుధీర్ రావు, తమ్మనవేని సతీష్, దీకొండ భూమేష్, పిట్టల వెంకటేష్, రాయిల్ల నవీన్, తాటిపల్లి రాజు, కన్నం రమేష్ గౌడ్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటాల వారోత్సవాలను జయప్రదం చేయాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 01:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం ముందు సోమవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొదల నాగరాజు, కాసాని పుల్లయ్య, ఎడ్ల యాదగిరి, అంజనేయులు, ల వకుమార్, నర్సయ్య, వెంకన్న, అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-01 అక్షరం న్యూస్**

నమస్తే తెలంగాణ దినపత్రిక నుండి ముత్తారం మండలానికి అక్రిడిటేషన్ కార్డు పొందిన కే. మల్లేష్ యాదవ్ ప్రస్తుతం విజయ క్రాంతి దినపత్రికకు పనిచేస్తున్నట్లు తెలిసిందని అన్నారు. ఆగస్టు 26న సదరు జర్నలిస్టు విజయ క్రాంతి దినపత్రికలో రాసిన ఖమ్మంపల్లి టూ హైదరాబాద్ , అక్రమ మట్టి రవాణా, కోట్లు సంపాదిస్తున్న స్థానిక నాయకులు అనే వార్త పై రిపోర్టు తెప్పించుకోవడం జరిగిందని అన్నారు.విజయక్రాంతి దినపత్రికలో ప్రచురితమైన వార్త పూర్తి అవాస్తవమని, ఖమ్మం పల్లిలో ప్రభుత్వ భూములలో 650 సిబిఎం మట్టి ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక రిపేర్ల కోసం అనుమతితో తరలించడం జరిగిందని, ఎక్కడ కూడా అక్రమ మట్టి రవాణా జరగలేదని, సంబంధిత జర్నలిస్టు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదులు అధిక సంఖ్యలో అందించారని కలెక్టర్ తెలిపారు.అక్రిడిటేషన్ కార్డు నిబంధనల ప్రకారం ఒక సంస్థ నుంచి పొందిన అక్రిడిటేషన్ కార్డు వేరే సంస్థకు మారిన నేపథ్యంలో రద్దు అవుతుందని అన్నారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న నేపథ్యంలో సంబంధిత జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డు రద్దు చేసి 48 గంటల వ్యవధి లోగా బస్సు పాస్, అక్రిడిటేషన్ కార్డు డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ద 1 పపల్లి జిల్లా అక్షరం న్యూస్



హైదరాబాద్ బంజారా హిల్స్ తాజ్ కృష్ణ హొటల్‌లో సోమవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామగుండం శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ ను పరిచయం చేశారు.

ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో భాగంగా అందరి సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు.

అలాగే కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కూడా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు ప్రత్యేకంగా కలసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి సంబంధించి పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ, "రాష్ట్ర అభివృద్ధి దిశగా జరుగుతున్న కార్యక్రమాల్లో రామగుండం నియోజకవర్గానికి మరింత ప్రాధాన్యం కల్పించేందుకు నేను కృషి చేస్తాను. ప్రజల సంక్షేమమే నా లక్ష్యం" అని తెలిపారు.

కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు, విశిష్ట అతిథులు హాజరై, ఉత్సాహభరితంగా సాగిన ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, సెప్టెంబర్ 01(అక్షరం న్యూస్)**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్ధం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

## అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
## నిర్దేశిత లక్ష్యం మేరకు ఓపెన్ స్కూల్లో మహిళలను జాయిన్ చేయాలి
## పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ఎంపిక చేయాలి
## ఇందిరా మహిళా శక్తిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్ 01(అక్షరం న్యూస్)**

మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా శక్తిపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ రుణాలు, ఏకరూప దుస్తుల కుట్టు పనులు, ఎర్రుపాలెం, కల్లూరులో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు, పెట్రోల్ బంక్ ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షిస్తూ పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అక్షరాస్యత పెంచే దిశగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించని మహిళలను గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లో నమోదు చేయాలని ఏపీఎం వారిగా లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, రాబోయే సమావేశం నాటికి లక్ష్యాలు చేరుకోని ఏపిఎం లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.



ప్రతి మండలం పరిధిలో సమావేశం నిర్వహించుకుని ప్రణాళిక ప్రకారం అడ్మిషన్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లా సమాఖ్య సమావేశాలు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అర్బన్ ప్రాంతాల్లో అనువైన స్థలాలను ఎంపిక చేయాలని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో ఎంపిక చేసిన స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు పనులు ప్రారంభం కావాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం నూతన స్వశక్తి మహిళా సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎస్.హెచ్.జి. లో లేని మహిళలను గుర్తించి నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని, బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. మహిళా సంఘాల రుణాల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, ఎన్.పి.ఏ. రికవరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, డిపిఎం, ఏపిఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్.

## కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /1 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ : మూడవ తారీఖున చంద్రుగొండ మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు వారు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. వి ఎం బంజర నుండి చంద్రుగొండ మీదుగా కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు కల్లూరు,తల్లాడ,ఏన్కూరు మరియు జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం చేరుకోవాలి. అదే విధంగా కొత్తగూడెం నుండి వి ఎం బంజర వైపు ప్రయాణించే వాహనదారులుజూలూరుపాడు,ఏన్కూరు,తల్లాడ మరియు కల్లూరు మీదుగా వి ఎం బంజర వైపు ప్రయాణించాలని కోరారు.ఇట్టి ట్రాఫిక్ డైవర్షన్ మూడవ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వాహనదారుల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు,ఆటంకాలు తలెత్తకుండా,ట్రాఫిక్లో చిక్కుకోకుండా పోలీసు వారు చేపట్టే ట్రాఫిక్ డైవర్షన్ ను గమనించి ప్రజలు సహకరించాలని డిఎస్పీ ఈ సందర్బంగా కోరారు.

# కేసముద్రం విలేజ్ మున్నూరు కాపు కుల అధ్యక్షుని ఎన్నిక.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 1/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధి లోని కేసముద్రం విలేజ్ మున్నూరు కాపు కుల అధ్యక్షుని ఎన్నిక మున్నూరు కాపు మండల అధ్యక్షుడు కముటం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కముటం శ్రీరంగం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉపఅధ్యక్షులు గా చిట్ల సంపత్,గుండు దామోదర్ ప్రధానకార్యదర్శి గా గుండు గోపాల్ సహాయ కాయదర్శి గా మాసడి అశోక్, కోశాధికారి ఆకుతోట శివకృష్ణ గార్ల ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి లక్కకుల నరసయ్య, కముటం స్వామి, మాసాడి శ్రీను, కముటం పెద్ద స్వామి, కముటం శ్రీధర్, కముటం శ్యామ్ కుమార్, ఉప్పానుతుల రమేష్, కముటం సురేందర్ గార్లు పాల్గొన్నారు.

# నిర్విరామ ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
## ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు

**ఖమ్మం, సెప్టెంబర్ 01(అక్షరం న్యూస్)**

నిర్విరామ ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలు అందించిన ఉద్యోగులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టు నెలలో పదవీ విరమణ పొందిన 10 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్య నారాయణ, ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన ముదిగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, శాంతి నగర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చాంద్ పాషా, హార్టికల్చర్ శాఖకు చెందిన ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్వరరావు, గిరిజన శాఖకు చెందిన హెడ్మాస్టర్ కొర్ర శివ, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డిప్యూటీ డెమో సాంబశివరెడ్డి, లంక సాగర్ పి.హెచ్.సి. సి.హెచ్.ఓ. పూలమ్మ, వైరా పి.హెచ్.సి. ఎంపిహెచ్ఎస్ పి. రాజ్యలక్ష్మి, కూసుమంచి తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ నరసింహాం, ట్రెజరీ విభాగం నేలకొండపల్లి ఎస్టిఓ అబ్దుల్ హాఫీజ్ లు పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డి.ఎస్.సి.డి.ఓ, జిల్లా అధికారులు చాలా చురుగ్గా పని చేశారని, జిల్లా పాలన సాఫీగా కొనసాగడంలో ఉత్సాహంగా, కీలకంగా పని చేశారని అదనపు కలెక్టర్ కొనియాడారు.

పదవీ విరమణ తర్వాత కూడా అంతే ఉత్సాహంగా ప్రభుత్వ విద్యా సంస్థలను పరిశీలించి మెరుగ్గా సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా శాఖ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అనేక మంది విద్యార్థులను జీవితంలో తీర్చిదిద్దారని అన్నారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ టీచర్ చాలా ప్రభావం చూపించిందని అన్నారు. రాబోయే యువతకు విలువలు ఉండాలంటే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ చాలా కీలకమని అన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా సేవలు అందించాలని, విద్యార్థుల జీవితాలను మంచి మార్గం వైపు నడపాలని అదనపు కలెక్టర్ అన్నారు. పదవీ విరమణ పొందిన డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ వార్డెన్ గ్రేడ్ 2 గా ప్రభుత్వ రంగంలో కెరియర్ ప్రారంభించానని అన్నారు. కరోనా సమయంలో విధులు నిర్వహణ చాలా సంతృప్తి ఇచ్చిందని, కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావడం, తన పని తాను సిన్సియర్ గా చేశానని అన్నారు. ఎన్నికల విధుల సమయంలో ఎంత ఒత్తిడి ఉన్నా మా శాఖ సిబ్బంది సహకారంతో తనకు కేటాయించిన విధులను కట్టుదిట్టంగా పూర్తి చేశానని అన్నారు. నేలకొండపల్లిలో మంజూరు చేసిన భవనాలు ఎస్సి సంక్షేమ శాఖ తరపున విజయవంతంగా మేయింటెన్ చేస్తున్నామని అన్నారు. పదవీ విరమణ పొందిన వివిధ శాఖల ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం అదనపు కలెక్టర్లు పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**పెన్షన్ అనేది బిక్ష కాదు- అది ఉద్యోగుల హక్కు**
**2004 సెప్టెంబర్ 1 నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీ పి ఎస్) అమలు చేస్తున్న ప్రభుత్వాలు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత లేని అయోమయ గందరగోళ జీవితం ఉద్యోగులది**
**ఎమ్మెల్యే,ఎంపీ,ఎమ్మెల్సీ లు మాత్రం ఎన్ని పెన్షన్లైనా తీసుకోవచ్చు**
**సీ పి ఎస్ రద్దుచేస్తానని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ని మరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సిపిఎస్ ని రద్దు చేయాలని డిమాండ్**
**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్**

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 1/అక్షరం న్యూస్ :-** ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వలన సుమారు 35 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం ఆర్థిక భద్రత,భరోసా కరువైందని, వారి భావి జీవితం గందరగోళంగా,అయోమయంగా మారిందని, కావున ప్రభుత్వం దీనిని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వం లో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో, అలాగే ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం సెప్టెంబర్ ఒకటి 2004 తర్వాత నియామకం ఐన ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తిస్తుందని ఆయన అన్నారు.

ప్రతినెలా ఉద్యోగి తన జీతంలో 10 శాతం ఇవ్వగా అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా జమ చేస్తుందని,ఈ నిధులను పెన్షన్ ఫండ్ మేనేజర్లు షేర్లు, బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు వంటి పెట్టుబడుల్లో వినియోగిస్తారని,ఇలా ఉద్యోగి, ప్రభుత్వం కలిపి పెట్టిన పెట్టుబడులపై వచ్చే లాభం ఆధారంగా ఉద్యోగులకు పెన్షన్ ఇస్తారని,కానీ ఇది గ్యారెంటీ కాదని వివరించారు.మార్కెట్ పరిస్థితులపై ఆధారపడటం వలన రిటైర్మెంట్ తరువాత తగినంత పెన్షన్ రాకపోవచ్చన్నారు.అదే పాత పెన్షన్ విధానంలో రిటైర్మెంట్ అనంతరం ఉద్యోగికి చివరి వేతనం ఆధారంగా జీవితాంతం గ్యారెంటీ పెన్షన్ లభిస్తుందన్నారు.పెన్షన్ మొత్తంపై గ్యారెంటీ లేకపోవడం వల్ల ఆర్థిక భరోసా లేక ఉద్యోగులు అభద్రతా భావంలోకి నెట్టి వేయబడుతున్నారని, వారి భవిష్యత్తు గందరగోళంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ చట్ట సభలకు ఐదేళ్ల కాల పరిమితితో ఎన్నుకోబడుతున్న ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే ఎంపీలకు మాత్రం ఎన్ని పదవులు అలంకరిస్తే అన్ని పెన్షన్లు కల్పించడం ఏంటని ఆయన విమర్శించారు. ప్రజా ప్రతినిధులకేమో ఐదేళ్ల కాలపరిమితికే పెన్షన్ కావాలి, కానీ, 30 సంవత్సరాలు సేవ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు మాత్రం పాత పెన్షన్ అవసరం లేదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు అని ఆయన ఉద్ఘాటించారు. ఇప్పటికైనా గత ఎన్నికలలో ప్రతిపక్ష నాయకుని హోదాలో సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం తనే ముఖ్యమంత్రి అయినందున తక్షణమే సిపిఎస్ రద్దుకై తగిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్య దర్శి నరసింహ రాజు,కార్యదర్శి వీసం నర్స య్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, మోహన్ కృష్ణ, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, భూక్య శ్రీను,సురేష్ కుమార్, బిజయ్,కళ్లెం వీరారెడ్డి, స్వరూప,ఏ. రమాదేవి, పాల్గొన్నారు







## ఇంచార్జి డి.ఎం.హెచ్.ఓ గా డాక్టర్ వాణి శ్రీ,

**... జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా డాక్టర్ కే.విజయ భాస్కర్**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్- 01 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వి. వాణిశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో హన్మకొండ నుంచి పదోన్నతి పై వచ్చిన డాక్టర్ కె విజయభాస్కర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులు సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షనులి మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఇల్లందకుంట ఫిషర్ మెన్ (కాంగ్రెస్) అధ్యక్షులుగా పిట్టల సతీష్ నియామకం

**జిల్లా ఫిషర్ మెన్(కాంగ్రెస్) చైర్మన్. బండి మల్లేష్**



**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్:**
ఇల్లందకుంట ఫిషర్మెన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గా పిట్టల సతీష్ ను నియమించినట్లు జిల్లా ఫిషర్ మెన్(కాంగ్రెస్) చైర్మన్ బండి మల్లేష్ తెలిపారు. మండల కేంద్రంలో గల శ్రీ సీతారాముల కళ్యాణం మండపం ప్రాంగణంలో నూతన మండల అధ్యక్షులుగా నియామకమైన సీతంపేట గ్రామానికి చెందిన పిట్టల సతీష్ నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి మల్లేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఫిషరిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముదిరాజ్ లకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తుందని అన్నారు. మండల కేంద్రంలో గల అన్ని గ్రామాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సతీష్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైస ఎల్లయ్య, తుపాకుల ఐలకొమరయ్య, కట్ల కుమారస్వామి, బురుగుల రాజు ,పాశం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వేదికగా అన్నప్రసాదం పంపిణీ

**దైవ భక్తితో అన్న ప్రసాదం స్వీకరించిన ప్రజలు -ఊరూ వాడా గణనాథుని సందడి**



**సూర్యాపేట/నేరేడుచర్ల/సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్) :**
సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో గల ఆర్కే కాంప్లెక్స్ వద్ద వరసిద్ధి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వరసిద్ధి గణపతి విగ్రహం రాచకొండ దినేష్ సింధు దంపతులు ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైరెడ్డి జితేందర్ రెడ్డి నాగలక్ష్మి దంపతుల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ పట్వారి కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సై రవీందర్ నాయక్, కొనతం చిన్న వెంకటరెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి, నాగండ్ల వెంకటేశ్వరరావు,నూకల సందీప్ రెడ్డి, బచ్చులకూరి ప్రకాష్ చింతమల్ల జయ బాబు, నాగండ్ల శ్రీధర్ వెంకటరెడ్డి, సోమిరెడ్డి, ఐత సుమంత్, కట్ట రామారావు, అరి బండి సురేష్ బాబు, వెంగళరావు, కొనతం నాగిరెడ్డి, తాళ్ల సురేష్ రెడ్డి, చింతమల్ల సైదులు, తాళ్ల సురేష్ రెడ్డి,పాండు నాయక్, ఆకారపు వెంకటేశ్వర్లు, గెల్లి శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, గోల్లా శ్రీనివాస్, పమిడిమర్రి వాసు, మోహన రెడ్డి, అనిల్, కందిబండ రవి, నటరాజ్ గోపాలకృష్ణ పోతుగంటి సత్యనారాయణ గజ్జల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు మరో ఆరు నెలలు

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు........**
**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**
**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్పె 1 ద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-09-2025 నుండి 01-10-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. లిఈ నిషేధాజ్ఞలు 01-09-2025 నుండి 01-10-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) %దీమీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1),



2016, యాక్ట్, 22 (1) నుండి మరియు 22 (2) (%ఖ) ఒ ( ఎ), - 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది లి01-09-2025 ఉదయం 6:00 నుండి 01-10- 2025 ఉదయం 6 గంటల వరకులి ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు

## కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజేపి ఆద్వర్యంలో ధర్నా..!


**అంతర్గాం ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందజేసిన ... కందుల సంధ్యారాణి...!**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబరు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, రైతులు, మహిళలు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదన్న కారణంగా అంతర్గాం మండల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బిజెపి జెండాలు ప్లాకార్డులు ధరించి నినాదాలు చేశారు. ఎమ్మార్వో కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని అంతర్గాం బీజేపీ మండల అధ్యక్షులు బొడకుంటి సుభాష్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి హాజరై కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. నిరసన చేస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ .... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇప్పటికీ అమలు కాలేదని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.మాజీ సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు...స్థానిక ప్రజల డిమాండ్ మేరకు గొలివాడ మీదుగా గోదావరి వంతెన నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని కోరారు.ఎల్లంపల్లి నిర్వాసితులు ఎన్నో సంవత్సరాలుగా నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారని వారికి ప్రభుత్వం వెంటనే తగిన నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, వారికి సకాలంలో యూరియా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఎఫ్సీఐ బాధితులకు గెలిచిన వెంటనే నెలరోజుల్లోగా వారికి డబ్బులు ఇప్పించే బాధ్యతని తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందని, వారు ఇచ్చిన హామీని గాలికి వదిలేసి ఇప్పటివరకు వారి గురించి పట్టించుకున్న పాపన పోలేదని అన్నారు.ఎఫ్ సిఐ బాధితులకు త్వరగా న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎమ్మార్వో గారికి వినతిపత్రాన్ని అందజేసి, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేర్గు నరేష్




, ఊరగొండ అపర్ణ మరియు నాయకులు కుదుముల సంజీవ్, సిలువేరు అంజి,సంతోష్,గంగరాజు,శనివారం నాగరాజు, సుధమల్ల రమేష్,మాదరాబోయిన రాకేష్,ఆలకుంట మహేష్,కందుల సంతోష్,కొల్లూరి లక్ష్మణ్,ఆలకుంట మల్లేష్,బాలసాని సత్యం గౌడ్, ఆవుల విజయ్ పాల్, తమ్మనవేణి మల్లేష్ యాదవ్, లాగిశెట్టి తిరుపతి, బొబ్బిలి రాము, సత్యం గౌడ్, మీడివెల్లి అంజి, మీడివెల్లి ప్రసాద్, మీడివేల్లి శ్రీకాంత్, నంది సాయి, సత్తయ్య,రంగా సాయి, ఆకుతోట సురేష్, ఆకుల హరీష్, సామాల అభి, మెండే అనిల్, మాడ ప్రభాకర్ రెడ్డి, మాదాసు ఉదయ్, దొరిశెట్టి కుమార్, తీగుట్ల నవీన్, బోడకుంట మల్లేష్, కుమార్, శ్రీకాంత్, పసుల రాజశేఖర్,బూడిద హర్ష,సిలారపు కళ్యాణ్ శాఖపురం కుమార్, గంగారాం, గొర్రె శ్రీను,జక్కుల పద్మ,కందుల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షల కోసం గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి..

సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల




**జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 1: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గ్రంథాలయాలను వినియోగించుకుని విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు టీచర్ ప్రమీల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేద విద్యార్థులను జ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాల వైపు చైతన్యం చేసేటటువంటి దిశగా సమత గ్రంథాలయ అన్నారు. ఈ లైబ్రరీని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడికి వచ్చే విద్యార్థులు చెబుతున్నారన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో ఇక్కడికి వచ్చి ఈ లైబ్రరీలో ఉన్న పుస్తకాలను చదవడం జరుగుతుందన్నారు. లైబ్రరీలో భారత రాజ్యాంగం, చరిత్ర పుస్తకాలు ,కథల పుస్తకాలు, నీతి పుస్తకాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలు, ఇంకా చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిసర ప్రాంత పాఠకులు విద్యార్థిని విద్యార్థులు వచ్చి చదువుకోవాలని కోరారు

# వరదలు ప్రకృతి విపత్తు కాదు ... పాలకుల దోపిడి విధాన ఫలితం..!!

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

"వరదలు ప్రకృతి విపత్తు కాదు – పాలకుల దోపిడీ విధానాల ఫలితం" అని రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వై. మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. రత్నకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి రాజమల్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. అంజయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల వలన లక్షల ఎకరాల్లో పంటలు నాశనం కాగా, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నివాసాలు జలమయం అయ్యాయి. రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు శిథిలమై సంబంధాలు తెగిపోయాయి. దీనిని 'ప్రకృతి విపత్తు' అని ప్రభుత్వాలు చెప్పడం అసమర్థతను దాచుకోవడమే తప్ప వాస్తవం కాదని వారు పేర్కొన్నారు. చెరువులు, నాలాలు, కుంటలు కబ్జా చేయడం, అడవులను కార్పొరేట్ సంస్థలకు వదిలివేయడం, నాసిరకం నిర్మాణాలతో చెక్‌డ్యాంలు, అనకట్టలు కట్టించడం వల్ల ప్రజల వేల కోట్ల ధనం నీటిపాలవుతోందని వారు వివరించారు. "రైతాంగం యూరియా కొరతతో ఇబ్బంది పడుతుంటే వరదలు మిగిలిన పంటలను కూడా మింగేసాయి. వరి పొలాల్లో ఇసుక మెట్లు పేరుకుపోవడం రైతులకు కుదేలైంది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నష్టపరిహారం పేరుతో మళ్లీ అధికార యంత్రాంగం స్కాంలకు తెరతీస్తోందని ఆరోపిస్తూ, నష్టపోయిన ప్రజలకు వెంటనే ఇళ్లు, తాగునీరు, రోడ్ల సౌకర్యాలు యుద్ధప్రతిపాదికన అందించాలని వారు డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వరి ఎకరానికి ?50 వేలు, మిర్చి, పత్తి, పెసర, కంది, పల్లి వంటి వాణిజ్య పంటలకు ఎకరానికి ?1 లక్ష నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఖరీఫ్‌లో తెలంగాణకు కావాల్సిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో 31 ఆగస్టు 2025 వరకు కేవలం 5.42 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా అవడం, అందులో ఎక్కువ భాగం ప్రైవేట్ సంస్థలకు మళ్లించడం వల్ల రైతులు అధికారుల కాళ్లకు మొరలు పెట్టే పరిస్థితి నెలకొన్నదని వారు వివరించారు. రామగుండం ఎరువుల కర్మాగారం సాకు చూపకుండా తక్షణమే యూరియాను సరఫరా చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో జరుగుతున్న అక్రమ విక్రయాలు, కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. "వరద నష్టాలపై, యూరియా కొరతపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు చేపడతాం" నాయకులు హెచ్చరించారు.

# పేదల పెన్నిధి సమ్మన్న

**కల్లుగీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ.**

**కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం –ఇంటికన్నె గౌడ కులస్తులు**

**అనంతరం బొందయ్య గౌడ్ కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేత**





**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 1/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గంధసిరి బొందయ్య గౌడ్ అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి బొందయ్య గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అందుబాటులో లేకున్నా గౌడ కులస్తుల చేత ఒక క్వింటా బియ్యం వారి కుటుంబానికి అందజేశారు. గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు పెద్దలు మాట్లాడుతూ ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, సేవ్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధసిరి మల్లేష్, దొమ్మటి శ్రీకాంత్, గంధ సిరి అనిల్ కుమార్, పవన్ కుమార్, నల్ల మాస సందీప్, చిర్ర సాయి, చిర్ర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపైన కాంగ్రెస్ సర్కార్ కుట్రలపై బిఆర్ఎస్ నిరసన

**అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం**

**సుంకిశాల, ఎస్ఎల్ బిసి, పోలవరం ప్రాజెక్టు కూలిపోతే రాని కమీషన్**

**కాళేశ్వరం రెండు పిల్లర్లు కుంగుతే ప్రాజెక్టు కూలిపోయిందని తప్పుడు ప్రచారం**

**బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్**

అపర భగీరథుడు కేసీఆర్ పై అక్రమ కేసులు పెట్టి, బీడు భూములను తడిపిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలకు నిరసనగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేసి నిరసన తెలిపారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధూకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు తదితరులు ఈసందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నలుమూలలకు నీళ్లు ఇచ్చి ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసిన కెసిఆర్ ని బద్నాం చేయాలని దురుద్దేశంతో చేస్తున్న ప్రయత్నం అని అన్నారు రకరకాల కారణాలతో ఒక ఫేక్ కమీషనర్ కూడా ఏర్పాటు చేసి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ నీ ఏదో రకంగా ఇబ్బంది పెట్టాలని దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును కేంద్రంగా చేసుకొని తప్పుడు ఆరోపణలతో నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు తెలంగాణ ప్రజల యొక్క జీవనాధారం కాళేశ్వరం ప్రాజెక్టు, దీన్ని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నంలో భాగంగానే, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కంకణం కట్టుకొని, పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన చేయడానికి చేతకావడం లేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలపై నుండి ప్రజల దృష్టిని మరల్చడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టు చూపించి కెసిఆర్ ని బద్నాం చేయడం కోసం చేస్తున్న ప్రయత్నం రెండు రోజుల శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చ పెడితే ఆ చర్చలో మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా ముఖ్యమంత్రి, మంత్రుల దగ్గర సమాధానం లేదని అన్నారు శాసన సభ సమావేశాల ద్వారా రాష్ట్ర ప్రజల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దొంగ నాటకాలు తేటతెల్లం అయిపోయిందని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు నిర్మాణం జరిగింది, ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఎన్ని లక్షల ఎకరాలకు ఎంత మంది రైతులకు ప్రయోజనం జరిగింది అనే విషయాలు సభలో వివరించడం జరిగిందని ఘోష్ కమిషన్ అనేది సుంకిశాల కూలిపోతే రాదు, ఎస్ఎల్ బిసి, కూలిపోతే రాదు, పోలవరం ప్రాజెక్టు కూలిపోతే కమిషన్ రాదు, కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇంత కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్ల వద్ద కుంగిపోతే, ఈ ప్రాజెక్టు నిర్మించిన ఎల్%ం%టీ సంస్థనే 200 కోట్లతో రిపేర్ చేసే బాధ్యత తీసుకుంటాం అని చెప్పిన అనుమతి ఇవ్వకుండా, కావాలనే మధ్యపెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టు విఫలం అని, పనికి రాదు అనే కుట్ర చేస్తున్నారని రేవంత్ రెడ్డి సర్కారు కక్ష సాధింపు చర్యలు దిగుతున్నారని మండిపడ్డారు దీని ద్వారా ఏం జరగబోతోందో ప్రజలు అందరు గమనిస్తున్నారని చంద్రబాబు నాయుడు నిర్మించబోయే బనక చెర్ల ప్రాజెక్టుకు గోదావరి జలాలను అప్పచెప్పే ప్రయత్నం జరిగిందని అన్నారు ఇప్పటికే అగ్రిమెంట్ పై సంతకం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను ఏం మాట్లాడలేదు, ఏం చేయలేదు అబద్ధాలు చెబుతున్నాడని అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో జన్మించిన తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం నీళ్లతో జలాభిషేకం చేసుకోవడం జరిగిందని చెప్పారు రాను న్న రోజుల్లో కేసిఆర్ పై ఎన్ని కుట్రలు చేసుకుంటలో, ఎన్ని కేసులు పెట్టి సిబిఐ కి అప్పగిస్తారో చూద్దాం అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజల కోసం నిర్మించిన ప్రాజెక్టు అని మీరు ఎన్ని కుట్రలు చేసినా చివరికి సత్యమే, ధర్మమే గెలుస్తుందని ప్రజల కోర్టు లో మాత్రం కాంగ్రెస్ బిజెపి పార్టీలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న కుట్రల విషయంలో శిక్ష తప్పదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కొయ్యడ సతీష్ గౌడ్, మాజీ జడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, పిఏసిఎస్ చైర్మన్ సందీప్ రావు , మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్ లతోపాటు పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవర్ హౌస్ కాలనీ ఆఫీసర్ స్కూటర్ సందర్శించిన డైరెక్టర్ జనరల్ మైన్స్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబరు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక పవర్ హౌస్ కాలనీ యన్.సి ఆఫీసర్స్ క్వార్టర్స్ ను గణేష్ మండపాన్ని సోమవారం ఉజ్వల్ థా డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ %ఁ% సి. ఐ. యం సందర్శించారు. ఉజ్వల్ థా డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ %ఁ% సి. ఐ. యం గతంలో తను యన్. సి. 50 క్వార్టర్ లో నివసించడము జరిగినదని ఇక్కడినుండే ఉన్నతమైన పదవులు పొందడము జరిగినదని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వచ్చిన ఉజ్వల్ థా డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ %ఁ% సి. ఐ. యం గారికి స్థానిక పవర్ హౌస్ కాలనీ యన్.సి క్వార్టర్స్ గృహ నివాసులు వారికి పూల బొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు జియం సేఫ్టీ చింతల శ్రీనివాస్, అధికారులు మోహన్ రావు, శ్రీకాంత్, వీరారెడ్డి, భుశంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్.

**కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /1 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

మూడవ తారీఖున చంద్రుగొండ మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు వారు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. వి ఎం బంజర నుండి చంద్రుగొండ మీదుగా కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు కల్లూరు,తల్లాడ,ఏన్కూరు మరియు జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం చేరుకోవాలి.అదే విధంగా కొత్తగూడెం నుండి వి ఎం బంజర వైపు ప్రయాణించే వాహనదారులుజూలూరుపా డు,ఏన్కూరు,తల్లాడ మరియు కల్లూరు మీదుగా వి ఎం బంజర వైపు ప్రయాణించాలని కోరారు. ఇట్టి ట్రాఫిక్ డైవర్షన్ మూడవ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వాహనదారుల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు,ఆటంకాలు తలెత్తకుండా, ట్రాఫిక్లో చిక్కుకోకుండా పోలీసు వారు చేపట్టే ట్రాఫిక్ డైవర్షన్ ను గమనించి ప్రజలు సహకరించాలని డిఎస్పీ ఈ సందర్భంగా కోరారు.

# మల్యాపూర్ చెరువు శిఖంలో పిచ్చి పాదలు చెత్తను తొలగించిన మున్సిపల్ అధికారులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబరు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు గౌతమి నగర్ క%%పోస్ట్ యార్డ్ లో వేస్ట్ టూ ఆడిట్ నిర్వహించారు . క్లీన్ నెస్ టార్గెట్ యూనిట్ గా గుర్తించిన మల్యాపూర్ చెరువు శిఖంలో గత కొన్నాళ్లుగా కుప్పలుగా నిలిచివున్న ఉన్న చెత్తను , తుప్పలను జె సి బి యంత్రం సహాయంతో తొలగించి చదును చేశారు . ఈ కార్యక్రమాలను నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా సానిటరీ ఇన్స్పెక్టర్లు రంగు నాగ భూషణం , సంపత్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ,వార్డు అధికారులు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో గర్రెపల్లి విద్యార్థిని ప్రతిభ



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబరు 1, అక్షరం న్యూస్.**

మాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ క్విజ్ టెస్ట్ లో గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జె శ్రీనిధి 40 మార్కులకు గాను 32 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలవడం తో పాటు ఈనెల 3 తేదీలో జిల్లా స్థాయిలో జరగబోవు టాలెంట్ టెస్ట్ కు కూడ ఎంపికయ్యారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వి అంజయ్య మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని మండల స్థాయిలో జరిగిన మ్యాథ్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ జూనియర్ విభాగంలో రెండో స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీకి ఎంపిక కావడం అభినందనీయమని, ఆ విద్యార్థికి మాథ్స్ సైన్స్ లో సరియైన తర్ఫీదునిచ్చి విద్యార్థిని ప్రోత్సహించిన గణిత సైన్స్ ఉపాధ్యాయుల ను అభినందించారు. విద్య వికాసానికి పునాది అని, ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆత్మవిశ్వాసంతో ఉన్నప్పుడు ఆ లక్ష సాధన కష్టతరమైనది కాదని,తన శక్తిని వినియోగించుకున్నట్లయితే సాధ్యం కానిది ఏమీ ఉండదని, అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ గేమ్స్ లో ఏడు విభాగాల్లో పథకాలు గెలుచుకోవడం గర్వకారణమని అన్నారు. తమ పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా స్కూల్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి ని ఏర్పాటు చేశామని , దానిని విద్యార్థులే నడుపుతున్నారని , బ్యాంకింగ్ సేవలు,ఆర్థిక క్రమశిక్షణ ఒక ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు నేర్పుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు

## -రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు.

**కరీంనగర్/ హుజురాబాద్/సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,45సంవత్సరాల రాజకీయ అనుభవం,14 ఏళ్ల ముఖ్యమంత్రి,15 ఏళ్ల ప్రతిపక్ష నాయకుడు ఉన్నత విద్యావేత్త సమున్నత రాజకీయ వేత్త విజనరీ అపర చాణక్యుడు అనితర సాధ్యుడు రాజనీతితో ఆరితేరిన పని రాక్షసుడు, హైటెక్ ముఖ్యమంత్రి హైదరాబాద్ అభివృద్ధి ప్రదాత అమరావతి రూపశిల్పి జనహితమే లక్ష్యంగా పనిచేస్తున్న సంక్షేమ సారథి తెలుగు జాతి వికాసానికి ఎనలేని సేవలందించిన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రకటించారు.

సెప్టెంబర్ 1న ఇదే రోజు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా

సోమవారం రోజున సమాఖ్య కార్యాలయంలో ప్రజా సంఘాలు, చంద్రబాబు అభిమానులు నిర్వహించిన సంబరాల వేడుకల్లో పోలాడి రామారావు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాజకీయ వారసత్వం లేదు, వేలకోట్ల కుబేరత్వం లేదు, సినిమా గ్లామర్ లేదు, గాఢ్ ఫాదర్ లేదు,అయితేనేమి క్రమశిక్షణ, కృషి పట్టుదల, వ్యూహ చాతుర్యం, దూరదృష్టి తో స్వయం కృషితో చంద్రబాబు ను ఎదురులేని నాయకుడిని చేసిందన్నారు.నాడు హైదరాబాదు లో హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ, నేడు అమరావతి లో క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నమెంటుకి బాబు శ్రీకారం చుట్టి భవిష్యత్ తరాలవారికి ఆద్యుడిగా నిలిచారని రామారావు కొనియాడారు.ఐటీని విరివిగా ప్రోత్సహించి హైదరాబాద్ ను ఆధునిక పురోగమనానికి నాంది పలికి నేడు హైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపి తెలుగు వారి జయ కేతనాన్ని ఎగురవేయుటకు బాబు ప్రధాన భూమిక పోషించారని పోలాడి గుర్తు చేశారు.ఎవరి జీవితంలోనైనా వయస్సు పరంగా 75 భారమైన సంఖ్యే కానీ అమరావతి పునర్నిర్మాణం, పోలవరానికి చేసింది సంపూర్ణ రూపం, పీ 4 రూపకల్పన, ఏఐ కి కొత్త చిరునామా, క్వాంటం వ్యాలీ ఇలా అసంఖ్యాక మైన లక్ష్యాల తో ఆటుపోట్లు ఎదురైనా ఫీనిక్స్ పక్షిలా తిరిగి లేస్తూతెలుగు జాతి అభివృద్ధికి అలుపెరుగని శ్రమిస్తున్న చంద్రబాబు కు వందనం అభివందనం అన్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఓ కుగ్రామం నారా వారి పల్లెలో జన్మించిన బాబు చదువుకు అక్కడ ప్రాథమిక పాఠశాల లేకపోవడం తో చదువుకొరకు చంద్రగిరికి రాను పోను 16 కిలోమీటర్లు నడిచి చదువుకున్న బాబు సెలవుల్లో తండ్రి ఖర్జూర నాయుడుతో పొలం పనికి వెళ్లి, పశువులను మేతకు తీసుకు పోయి తండ్రికి సహాయం చేసే వాడని, స్కూల్లో ఎవరికీ కష్టం వచ్చినా అండగా నిలబడడంతో టీచర్లు ముచ్చట పడిపోయి బాబును క్లాస్ లీడర్ గా చేశారన్నారు.తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కాలేజిలో డిగ్రీ చదివేటప్పుడు విద్యార్థి సంఘం నాయకుడిగా ఎన్నికై క్యాంపస్ రాజకీయాల్లో బాబు చురుకైన పాత్ర పోషించారన్నారు.నారా వారి పల్లెలో సరైన రోడ్డు లేకపోవడం తో సొంతూరి ప్రజల భాగస్వామ్యం తో ఎడ్ల బండ్ల తో మట్టి తెప్పించి రోడ్డు నిర్మాణం చేపట్టి బస్సు వచ్చే ఏర్పాటు చేశారని చెప్పారు.శ్రమ దానం కార్యక్రమానికి ఈ సంఘటనే స్ఫూర్తిగా నిలిచిందని పోలాడి రామారావు పేర్కొన్నారు.ఆర్థిక శాస్త్రం లో పీజీ చేసిన అదే యూనివర్సిటీ లో రీసర్చ్ స్కాలర్ గా ఉంటూనే రాజకీయాల వైపు అడుగు వేసిన బాబు తొలిసారి 1978 శాసనసభ ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెస్ నేటి కాంగ్రెస్ తరపున చంద్రగిరి సీటు దక్కటం తో చేతిలో చిల్లి గవ్వ లేకపోవడం తో తండ్రితో బ్రతిమిలాడుకొని , మారాం చేసి, తండ్రి ఖర్జూర నాయుడు వద్ద లక్ష రూపాయలు తీసుకొని ఎన్నికల్లో విద్యార్థులతో ప్రచారం నిర్వహించి , ఓటర్లకు వ్యక్తి గతంగా ఉత్తరాలు రాసి, ఇంటింటి ప్రచారం నిర్వహించి 28 ఏళ్ల వయసులోనే తొలి సారిగా యువ ఎం ఎల్ ఏ గా చంద్రబాబు అసెంబ్లీ కీ ఎన్నికయ్యారన్నారు. 1980-83 మధ్య పురావస్తు, సినిమా టో గ్రఫీ, సాంకేతిక విద్య, పశుసంవర్ధక, చిన్న నీటిపారుదల శాఖల మంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారన్నారు.



చంద్రబాబు వ్యక్తిత్వం నచ్చడం తో 1981 లో తన కుమార్తె భువనేశ్వరి తో చంద్రబాబు నాయుడు కి ఎన్టీఆర్ వివాహం జరిపించారన్నారు. 1982 లో ఎన్టీఆర్ టీడీపీ స్థాపించి అఖండ విజయం సాధించి సీఎం గా ప్రమాణ స్వీకారం చేయగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన బాబు టీడీపీ చేతిలో ఓటమి పాలయ్యారన్నారు.ఎన్టీఆర్ చుట్టూ ఉన్న పరిస్థితులని చూశాక ఆయనకు అండగా ఉండాలని భావించి టీడీపీ లో చేరి ప్రధాన కార్యదర్శి హోదాలో చంద్రబాబు ఎన్టీఆర్ కు కుడి భుజంగా మారారన్నారు.

1984 ఆగస్ట్ లో ఎన్టీఆర్ గుండె బైపాస్ సర్జరీ కోసం అమెరికాలో ఉండగా అప్రజాస్వామికంగా నాటి కేంద్ర ప్రభుత్వం కుట్రలతో ఎన్టీఆర్ ను సీఎం పదవి నుంచి భర్తరఫ్ చేయగా, ప్రతిపక్షాలతో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంతో చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించడంతో తిరిగి నెల రోజులకే మళ్లీ ఎన్టీఆర్ సీఎం అయ్యారన్నారు.టిడిపి టిక్కెట్ పై 1989 లో కుప్పం నియోజకవర్గం నుంచి బాబు పోటీ చేసి విజయం సాధించి ఇప్పటి వరకు వరసుగా 8 సార్లు కుప్పం నియోజకవర్గం నుంచి బాబు గెలుపొందరాన్నారు. చంద్రగిరితో కలిసి మొత్తం 9 సార్లు ఎంఎల్ఏగా గెలుపొందడం విశేషమన్నారు.

1995 లో టిడిపి లో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్ 1, 1995లో ఉమ్మడి ఏపీ సీఎం గా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లి నిత్య శ్రామికుడిగా సంక్షేమం ,అభివృద్ధి సుపరిపాలనకు మారు పేరు గా చంద్రబాబు నాయుడు నిలిచారన్నారు.శ్రమదానం, పచ్చదనం పరిశుభ్రత, జన్మభూమి, రోడ్ల విస్తరణ , డయల్ యువర్ సీఎం తో ప్రజలతో ముఖంత్రి ముఖాముఖి లాంటి అనేక వినూత్న కార్యక్రమాలకు చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు.సింగపూర్ వెళ్లి పారిశుధ్య వ్యవస్థపై లోతైన అధ్యయనం చేసి దేశంలోనే తొలిసారిగా రాత్రి పూట రోడ్లను శుభ్రం చేయడం చంద్రబాబు ప్రారంభంచారన్నారు. యువతను ఐటీ వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రతి రెవెన్యూ డివిజన్ కి ఓ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయించి, జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారని చెప్పారు.విద్యార్థులు ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం లో ఉండగానే క్యాంపస్ సెలక్షన్ లు ప్రారంభించారన్నారు.క్రీడలకు ఇండోర్, ఔట్ డోర్ స్టేడియాలు నిర్మించి అంతర్జాతీయంగా వేదికలుగా మార్చారన్నారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన గ్రామానికి మహిళల ఆర్థిక అభివృద్ధి డాక్రా సంఘాలు ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల ద్వారా పేద మహిళల జీవితంలో సానుకూలమైన మార్పులు తెచ్చాయన్నారు.మహిళలకు కట్టెల పొగ పొయ్యిన బారిన నుంచి తప్పించి దీపం పథకం ప్రవేశపెట్టి గ్యాస్ సిలిండర్ ఏర్పాటు చేశారని చెప్పారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, యంత్ర పరికరాలు ఏర్పాటు చేశారని, సింగరేణి నీ లాభాల బాటలో నడిపించారన్నారు.విద్యుత్ సంస్కరణలతో మిగులు విద్యుత్ అందుబాటులో ఉంచారన్నారు.

శాసన సభ సమావేశాలను ప్రత్యక్ష ప్రసారం తొలిసారి ప్రవేశపెట్టిన రాష్ట్రంగా చరిత్ర సృష్టించిందన్నారు. 46 రకాల సేవలను ఓకె చోట అందించాలని సంకల్పించి రాష్ట్రంలో తొలిసారిగా ఈ సేవా కార్యక్రమాలు 2000 సంవత్సరంలో బాబు ప్రవేశపెట్టరాన్నారు.2002 లో 5 వెల సీట్ల తో మాదాపూర్ లో హైటెక్స్ ప్రారంభించారాన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా బాబు విజన్ 2020 తో హైదరాబాద్ ను ఐటీ హబ్ గా తీర్చి దిద్దారన్నారు. మైక్రో సాఫ్ట్, సైబర్ టవర్స్ ఏర్పాటు చేశారని అన్నారు.ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఐ ఐ ఐ టీ, నర్సార్ వంటి ప్రతిష్ఠాత్మమైన విద్యా సంస్థలు జీనోమ్ వంటిదిగ్గజఫార్మా కంపెనీల ఏర్పాటు లో చంద్రబాబు నాయుడు విశేష కృషి చేశారని రామారావు కొనియాడారు.చంద్ర బాబు కృషితో సువిశాలమైన శంషాబాద్ అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు . అనేక ఫ్లయి ఓవర్ నిర్మాణాలు, విశాలమైన రోడ్లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

1996 లో లోకసభ ఎన్నికల్లోఏ పార్టీకి పూర్తి మెజారిటీ సాధించని నేపథ్యంలోచంద్రబాబు నాయుడు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనిర్ గా దేవే గౌడ, ఐ కే గుజ్రాల్ లను ప్రదానులుగా నియమించారని, ప్రధాని పదవి అవకాశం వచ్చినా చంద్రబాబు నాయుడు కాదనుకుని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ అభివృద్దే ధ్యేయంగా పనిచేశారన్నారు.ఎన్డీఏ కన్వీనర్ గా వాజపేయి ప్రభుత్వం ఏర్పాటులో. రాష్ట్ర పతి గా అబ్దుల్ కలాం ఆజాద్, దళిత స్పీకర్ గా జీ ఎం సి బాలయోగి ల నియామకంలో చంద్రబాబు నాయుడు దే కీలక భూమిక పాత్ర అని కొనియాడారు. హైదరాబాద్ లో మత కల్లోలాల ను పూర్తిగా నిర్మూలించి గుండాయిజాన్ని, ఫాక్షనిజాన్ని ఉక్కు పాదం తో ఉమ్మడి రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు అణిచివేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పి శాంతి భద్రతలు కాపాడి సుస్థిర అభివృద్ధి కీ చంద్రబాబు నాయుడు విశేష కృషి చేశారని రామారావు పేర్కొన్నారు. నేడు మోడీ ప్రభుత్వ ఏర్పాటుకు బాబు మద్దతు కీలకంగా మారిందన్నారు.ఎన్నో సంక్షోభాలు పరిష్కరించే, తెలుగు జాతి జనహితమే లక్ష్యంగా పనిచేస్తున్న విజనరీ నేత యువత ఆశాకిరణం దేశం మెచ్చే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకొంటూ చంద్రబాబుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పోలాడి రామారావు తెలిపారు.

# పారిశుద్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం..




**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 01/అక్షర న్యూస్:** రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు సోమవారం పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ, వాన, చలి అని లేకుండా నిరంతరం మున్సిపల్ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వారు పారిశుధ్య కార్మికులు అని, వారికి ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, వారి ఆరోగ్య రీత్యా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి, టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ,షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, ప్రత్యేకత గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ, వైద్యులు చందన, ఫార్హనోద్దిన్ మహామూత పటేల్, సంధ్య రాణి, ఝాన్సీ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి పంజాల ప్రతాప్ గౌడ్, సూపర్ వైజర్లు అరుణ, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది రామకృష్ణ, నరేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పాత ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి..

## మున్సిపల్ అధికారులు. అధికారుల శాంతి యువత నిరసన

ద

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్:** జమ్మికుంట మున్సిపాలిటీ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న అధికారులు జిపీఎఫ్ విధానాన్ని రద్దు చేసి సిపీఎస్ విధానాన్ని అమలు చేయడం వల్ల పెన్షన్ విధానాన్ని కోల్పోతున్నామని నిరసిస్తూ విధులు సమయం పూర్తి అయ్యాక సోమవారం శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ వాణి, వార్డు ఆఫీసర్ లక్ష్మీ నారాయణలు మాట్లాడుతూ 2004 యాక్ట్ ప్రకారంగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేయాలి. సిపిస్ చేయడం వల్ల పెన్షన్ స్కీమ్ విధానాన్ని తాము కోల్పోతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, శ్రీనివాస్, టీ పి బి ఓ దీపిక, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు పలువురు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని

## .... అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లాగలమర్రి గ్రామానికి చెందిన గొర్రె సునీల్ నంది మేడారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయంలో ఆరవ తరగతిలో సీటు ఖాళీగా ఉన్నందున ఆ సీటు తన కూతురు గొర్రె సమన్వితకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్సి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని నగరం శాద్ నగర్ కు చెందిన ఎం. శేషగిరి రావు తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గోదావరిఖని జవహర్ నగర్ కు చెందిన షహీదా బేగం తనకు ఎక్కడైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవకాశం అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ తన కరెంట్ బిల్లులో ఎస్.రవీందర్ కు ఏ.రవీందర్ అని వస్తుందని తన పేరును మార్పు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్.ఈ ఎలక్ట్రిసిటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నరకం చూపిస్తున్న రోడ్లు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు సిపిఐ బహిరంగ లేఖ



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 1/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు నరకాన్ని తలపిస్తున్నాయని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్,సిపిఐ మండల నాయకులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు.సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో గుంతలమైన రోడ్ల వద్ద నిల్చొని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే గారికి బహిరంగ లేఖ వ్రాశారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ కే సముద్రం మున్సిపాలిటీగా ఏర్పాటు చేశామని, మున్సిపాలిటీ అభివృద్ధికి వందల కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెబుతున్న మాటలు, మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవు అన్న చందంగా ఉన్నాయని విమర్శించారు.మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం బాధాకరమన్నారు.రోడ్లు గుంతలుగా ఏర్పడడంతో వాహనదారులు, ప్రజలు నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. గుంతల మయమైన రోడ్ల వలన చినుకు పడితే గుంతలన్నీ నీళ్లతో నిండడం వలన ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతల మయమైన రోడ్ల వలన ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ప్రయాణికులు భయాందోళన మధ్య ప్రయాణిస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్లను మరమ్మత్తు చేసి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, సామ సారయ్య, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్థరాత్రి అరెస్టులపై బీజేపీ నేత జనార్దన్ రెడ్డి ఆగ్రహం

## ...రాహుల్ దిష్టిబొమ్మ దహనం



**పెద్దపల్లి రూరల్ ప్రతినిధి సెప్టెంబర్ 1 అక్షరం న్యూస్**

?రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసినందుకు సంబంధించి కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు పలువురిని అరెస్టు చేశారు. అర్ధరాత్రి అరెస్టులు చేయడంపై బీజేపీ నాయకుడు జనార్దన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.?ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వాల మాదిరిగానే బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతోందని, దీనికి తగిన గుణపాఠం తప్పదని జనార్దన్ రెడ్డి హెచ్చరించారు. అర్ధరాత్రి అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని, అక్రమ అరెస్టులతో అధికారాన్ని చెలాయించాలని చూడడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.?కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్లో అరెస్టు అయిన వారిలో చల్ల చంద్రమౌళి, శంకరాచారి, రామగిరి మహేందర్, ఏదునూరి వెంకటేశ్వర్లు, జంగా కిరణ్ రెడ్డి, కూస రాజు, మంద రాంరెడ్డి, తదితరులు ఉన్నారు

# కొత్తగా ఉద్యోగం వచ్చిందా?




ప్రస్తుతం డిగ్రీ లేదా ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్‌లో చేరే వారికి ఉద్యోగం అనేది ఓ ఎమోషన్. తమ సొంత కాళ్లపై తాము నిలబడతామనే నమ్మకం కోసం చాలా మంది యువత కొత్త ఉద్యోగాల కోసం చూస్తూ ఉంటారు. అయితే ఉద్యోగం వస్తేనే సరిపోదని ఉద్యోగం వచ్చిన తర్వాత నుంచి ఫైనాన్షియల్ ప్లానింగ్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఉద్యోగం వచ్చిన వాళు తీసుకోవాల్సిన ఫైనాన్షియల్ ప్లానింగ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మొదటి ఉద్యోగం చేసిన వారు కచ్చితంగా ఆర్థిక పరిస్థితులను తిరిగి గాడిలో పెట్టాలని లక్ష్యంగా ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడానికి ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యమని వివరిస్తున్నారు. మంచి ఆర్థిక ప్రణాళిక మీ ఖర్చులపై స్పష్టత, నియంత్రణను తీసుకురావడమే కాకుండా దీర్ఘకాలిక ఆర్థిక శ్రేయస్సుకు బలమైన పునాది వేస్తుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ప్రణాళిక విషయంలో తెలుసుకోవాల్సిన ముఖ్య సమాచారాన్ని చూద్దాం. మీ ఆర్థిక స్థితి గురించి స్పష్టమైన అవగాహన పొందడం చాలా ముఖ్యం. మీ ఆస్తుల నుంచి మీ అప్పులను తీసివేయడం ద్వారా మీ నికర విలువను లెక్కించాలి. ఖర్చు విధానాలు, పొదుపు ప్రాంతాలను గుర్తించడానికి మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను ట్రాక్ చేయాలి. అలాగే మీ ప్రస్తుత పొదుపులు, పెట్టుబడి హోల్డింగ్‌లు, బాకీ ఉన్న అప్పులు, ఇప్పటికే ఉన్న బీమా కవరేజీని కూడా పరిశీలించాలి. ఈ స్వీయ అంచనా మీకు సమాచారంతో కూడిన ప్రణాళికతో ముందుకు సాగడానికి అవసరమైన స్పష్టతను ఇస్తుంది. స్మార్ట్ ఫ్రేమ్‌వర్క్‌ని ఉపయోగించి స్వల్పకాలిక (1%-%3 సంవత్సరాలు), దీర్ఘకాలిక (5o సంవత్సరాలు) లక్ష్యాలను ఏర్పరచుకోవాలి. ఇంటి కోసం పొదుపు చేయడం, పదవీ విరమణ కోసం పెట్టుబడి పెట్టడం లేదా మీ పిల్లల విద్యకు నిధులు సమకూర్చడం వంటివి ఉండవచ్చు. స్పష్టమైన లక్ష్యాలు మీ ప్రణాళిక ఉద్దేశ్యం మరియు దిశను అందిస్తాయి. 50/30/20 నియమాన్ని ఉపయోగించి మీ బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. మీ ఆదాయంలో 50 శాతం నిత్యావసరాలకు, 30 శాతం విచక్షణా ఖర్చులకు, 20 శాతం పొదుపు మరియు రుణ చెల్లింపులకు కేటాయించండి. మీ ఖర్చు అలవాట్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. మీరు మీ ఆదాయానికి తగ్గట్టుగా జీవిస్తున్నారని, మీ లక్ష్యాల వైపు స్థిరంగా పనిచేస్తున్నారని నిర్ధారించుకోవడానికి అవసరమైన చోట సర్దుబాటు చేయాలి. మూడు నుంచి ఆరు నెలల జీవన వ్యయాలను ప్రత్యేక, సులభంగా యాక్సెస్ చేయగల ఖాతాలో పక్కన పెట్టాలి. ఈ నిధి వైద్య అత్యవసర పరిస్థితులు, ఉద్యోగ నష్టం లేదా అత్యవసర మరమ్మతులు వంటి ఊహించని సంఘటనలకు ఆర్థిక పరిపుష్టిగా పనిచేస్తుంది. సంక్షోభంలో అప్పులను నివారించడానికి మీకు సహాయపడుతుంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌ల వంటి అధిక వడ్డీ రేట్లు ఉన్న అప్పులను చెల్లించడం అత్యంత ప్రాధాన్యతగా ఉండాలి. విలువ తగ్గుతున్న ఆస్తులపై కొత్త అప్పులను నివారించడం గురించి జాగ్రత్త వహిం ఆర్థిక రక్షణకు బీమా చాలా అవసరం. మీ కుటుంబ భవిష్యత్తును కాపాడుకోవడానికి మీకు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉండడం చాలా ముఖ్యం. ఆరోగ్యం, ప్రమాద బీమా కూడా అంతే ముఖ్యమైనవి. అవి మీ పొదుపును కోల్పోకుండా వైద్య ఖర్చులను భరించడంలో సహాయపడతాయి. మీ జీవనశైలి అవసరాల ఆధారంగా మీరు వాహన, గృహ లేదా ప్రయాణ బీమా వంటి ఇతర కవరేజీని కూడా పరిగణించవచ్చు.

# బిజినెస్

## పెట్టుబడిదారులకు శుభవార్త.. ఆ పథకంలో పెట్టుబడితో తక్కువ సమయంలో అధిక రాబడి




భారతదేశంలోని పెట్టుబడిదారులు తక్కువ సమయంలో అధిక రాబడి వచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ మంచి రాబడి కోరుకునే వారి సంఖ్య పెరిగింది. ఇలాంటి వారికి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ మెరుగైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ అనేది స్వల్పకాలిక రుణ సాధనాల్లో పెట్టుబడి పెట్టే రుణ నిధి. సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి ట్రెజరీ బిల్లులు (టి-బిల్లులు), వాణిజ్య పత్రాలు, డిపాజిట్ సర్టిఫికెట్లు, కొలేటరలైజ్డ్ లెండింగ్, బారోయింగ్ ఆబ్లిగేషన్స్ (సీబీఎల్ఓ) వంటి సాధనాల్లో చేస్తారు. వీటి పరిపక్వత కాలం సాధారణంగా 91 రోజుల వరకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ పథకం ద్వారా వచ్చే ముఖ్య ప్రయోజనాలను తెలుసుకుందాం. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ ప్రయోజనాలు సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్‌లో ఎంట్రీ, ఎగ్జిట్ రుసుములు ఉండవు. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు స్వల్ప కాలానికి ఉద్దేశించినవి కాబట్టి అవి వడ్డీ రేటు హెచ్చుతగ్గుల నుంచి తక్కువ రిస్క్‌ను ఎదుర్కొంటాయి. కనీస పెట్టుబడి మొత్తం పథకాలను బట్టి మారుతూ ఉంటుంది. పెట్టుబడిదారులు తమ బడ్జెట్ ప్రకారం పెట్టుబడి పెట్టడానికి సరళతను అందిస్తుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పనితీరు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారునికి భద్రత, ద్రవ్యతను అందిస్తుంది. దీని ప్రకారం ఫండ్ మేనేజర్ మంచి క్రెడిట్ రేటింగ్, డిఫాల్ట్ అవకాశాలు తక్కువగా ఉన్న సాధనాల్లో పెట్టుబడి పెడతాడు. రాబడిని సృష్టించడం కంటే మూలధన రక్షణ చాలా ముఖ్యం. ఇది స్వల్పకాలిక పెట్టుబడి ఎంపిక కాబట్టి, వడ్డీ రేటు హెచ్చుతగ్గులకు ఇది తక్కువ హాని కలిగిస్తుంది. తక్కువ రిస్క్‌తో స్వల్పకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. వెంటనే నగదు అవసరం లేని మిగులు నగదు ఉన్న వ్యక్తి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడిని పొందవచ్చు. లిక్విడ్ ఫండ్లు సాధారణంగా సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ కంటే మెరుగైన రాబడిని అందిస్తాయి. పెట్టుబడిదారులు తరచుగా అత్యవసర నిధిని నిర్మించడానికి తమ డబ్బును లిక్విడ్ ఫండ్లలో పెడతారు. అవసరమైన సమయంలో డబ్బును సులభంగా పొందవచ్చు. లిక్విడ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడానికి, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న పథకాన్ని అందించే ఫండ్ హౌస్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. మీరు వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన తర్వాత పెట్టుబడి పెట్టడానికి అవసరమైన దశలను అనుసరించాల్సి ఉంటుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి మీరు థర్డ్ పార్టీ పెట్టుబడి యాప్‌లను కూడా ఉపయోగించవచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రాత్రిపూట తాగాల్సిన మ్యాజిక్ డ్రింక్.. మానసిక ఒత్తిడి, నిద్రలేమికి ఇక టాటా చెప్పండి..!

ప్రస్తుత బిజీ లైఫ్ లో ఆరోగ్య సమస్యలు సాధారణమైపోయాయి. రాత్రివేళ ప్రశాంతంగా నిద్రపోవాలంటే.. రోగనిరోధక శక్తిని పెంచుకోవాలంటే.. ఇంట్లో సులభంగా లభించే దాల్చిన చెక్క, పసుపుతో తయారయ్యే పాలను తాగడం ఆరోగ్యకరంగా ఉంటుంది. ఇది శరీరానికి ఉపశమనం ఇచ్చే సహజ మార్గం. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో చాలా మంది తరచూ నిద్రలేమి, చిన్నచిన్న జబ్బుల వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ తరహా ఆరోగ్య సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇంట్లో సులభంగా దొరికే పదార్థాలు వాడటం మంచిది. రాత్రి పడుకునే ముందు దాల్చిన చెక్క, పసుపు కలిపిన పాలు తాగడం ఆరోగ్యాన్ని మెరుగుపరిచే మంచి అలవాటు. రోగనిరోధక శక్తి పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం శరీరాన్ని వ్యాధుల నుంచి రక్షించే శక్తిని పెంచుతుంది. దాల్చినచెక్కలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉంటాయి. ఇది శరీరాన్ని వైరల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు వంటి సమస్యల నుండి కాపాడుతుంది. వీటిని పాలలో కలిపి తాగితే చలికాలపు వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది. రాత్రి నిద్ర రాక ఇబ్బంది పడేవారు ఈ పాలను తాగితే శరీరం రిలాక్స్ అవుతుంది. ఇందులోని సహజ గుణాలు మనసును ప్రశాంతంగా ఉంచి.. మానసిక ఒత్తిడిని తగ్గించి నిద్రను మెరుగుపరుస్తాయి. ఇది రసాయన నిద్ర మందులకు మంచి ప్రత్యామ్నాయం. పసుపు పాలు శరీరంలోని వాపులను, ముఖ్యంగా మోకాళ్ళ నొప్పులు, కండరాల నొప్పులను తగ్గించడంలో ఉపశమనం ఇస్తాయి. దాల్చినచెక్క రక్తప్రసరణను మెరుగుపరిచి ఇతర నొప్పుల నుండి ఉపశమనం కలిగించగలదు. ఇది వృద్ధులు వాడితే ఎంతో ఉపయోగకరం. ఈ పాలను తాగడం వల్ల అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మెటబాలిజంను వేగవంతం చేసి బరువు తగ్గే ప్రక్రియకు సహాయపడుతుంది. ఒక గ్లాసు పాలు తీసుకుని బాగా వేడి చేయండి. అందులో అర టీస్పూన్ పసుపు పొడి, ఒక చిటికెడు దాల్చినచెక్క పొడి వేసి బాగా కలపండి. కావాలనుకుంటే రుచి కోసం ఒక స్పూన్ తేనె కలుపుకోవచ్చు. బాగా కలిపి కాస్త వేడిగా ఉండగానే తాగండి. ఇది సాధారణ ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుంది. అయితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. కొన్ని సందర్భాల్లో దాల్చినచెక్క లేదా పసుపు పాలు శరీరానికి అనుకూలంగా ఉండకపోవచ్చు. ముఖ్యంగా గర్భిణీలు, రోగనిరోధక మందులు వాడేవారు ముందుగా వైద్యులను సంప్రదించాలి.



## ఈ మొక్కలు మీ ఇంట్లో ఉంటే.. చక్కటి ఆరోగ్యం, మెరిసే అందం మీ వెంటే..!



శతాబ్ధాల కాలం నుంచి మన ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కలను పలు రకాల చికిత్సలకు మెడిసిన్‌గా వాడుతున్నారు. ఇవన్నీ మన శరీర ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి వాటిలో కొన్నింటిని మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. అలాంటి ఆయుర్వేద ఔషధ మొక్కలు వాటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో కొన్నింటి గురించి ఇక్కడ తెలుసుకుందాం. .ప్రకృతిలో లభించే అనేక రకాల మొక్కలు, చెట్లు ఆయుర్వేద ఔషధాలుగా పనిచేస్తాయి. శతాబ్ధాల కాలం నుంచి మన ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కలను పలు రకాల చికిత్సలకు మెడిసిన్‌గా వాడుతున్నారు. ఇవన్నీ మన శరీర ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి వాటిలో కొన్నింటిని మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. అలాంటి ఆయుర్వేద ఔషధ మొక్కలు వాటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో కొన్నింటి గురించి ఇక్కడ తెలుసుకుందాం..పుదీనా: పుదీనా ఆకులు.. వీటి వాసన చూస్తేనే మూడ్ అంతా రిఫ్రెష్ అయిన ఫీలింగ్ కలుగుతుంది. వంటల్లోనూ మంచి రుచి, వాసన అందించడానికి పుదీనాను వాడుతుంటారు. పుదీనా వంటల టేస్ట్ పెంచడానికే కాదు.. మన ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. రోజూ కొన్ని పుదీనా ఆకులు మన ఆహారంలో భాగంగా తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా టీ, సాస్, స్వీట్లు మొదలైన వాటికి రుచి, సువాసన కోసం దీన్ని కలుపుతారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఉబ్బరం తగ్గిస్తుంది. కరివేపాకు: పప్పు, సాంబారు వంటి అన్ని వంటకాల్లో కరివేపాకు వాడతారు. కరివేపాకు ఆకులలో క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, జింక్, పీచు పోషకాలతోపాటు విటమిన్-సి, విటమిన్-బి, విటమిన్-ఇలు అధికం. రోజూ దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బోలెడన్ని ప్రయోజనాలు పొందుతారు. మధుమేహులకు ఇది సరైన ఆహారం. నాడీసంబంధిత వ్యాధుల్నీ, క్యాన్సర్లనీ అడ్డుకుంటుందట. ఇందులో ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. లెమన్ గ్రాస్: సువాసనతో కూడిన మొక్క లెమన్ గ్రాస్. దీన్ని టీ, సూప్, థాయ్ వంటకాల్లో వాడతారు. ఈ మొక్క ఔషధ గుణాలతో నిండి ఉంది. యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్. ఇన్ఫెక్షన్, బ్యాక్టీరియా నుండి శరీరాన్ని రక్షిస్తుంది. లెమన్ గ్రాస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. రక్తంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ లెవల్స్ ను కూడా తగ్గిస్తుంది. ఈ లెమన్ గ్రాస్‌లో అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి శరీరంలోని ఇమ్యూనిటీ వ్యవస్థను పటిష్ట పరుస్తుంది. వ్యాధులు, రోగాలతో పోరాడే శక్తిని ఇస్తాయి. గిలోయ్: రోగనిరోధక శక్తిని పెంచే గుణాలకు ప్రసిద్ధి చెందినది గిలోయ్. ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తిప్పతీగ లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. వీటిని మెడిసిన్స్ తయారీలో కూడా ఉపయోగిస్తారు. తిప్పతీగ ఆకులను రోజుకు రెండు తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని బాగా పెంచి ఎక్కువ వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. డయాబెటిక్ సమస్యలు ఉన్నవారు తిప్పతీగ చూర్ణం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం తీసుకుంటే షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో ఉంచుకోవచ్చు. తులసి: హిందూ మతంలో తులసికి ప్రత్యేక ప్రముఖ్యత ఉంటుంది. వారిలో దాదాపు ప్రతి ఒక్కరి ఇంటి ముంగిట తులసి చెట్టు కనిపిస్తుంది. ఎందుకంటే తులసి చెట్టును లక్ష్మీదేవి స్వరూపంగా భావిస్తారు. అందుకే ప్రతిరోజూ తులసి చెట్టుకు నీరు పోసి ఉదయం, సాయంత్రం దీపాలు వెలిగిస్తారు. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. అయితే, తులసి మొక్క కేవలం మతపరమైన ప్రాముఖ్యతలకు మాత్రమే కాదు..పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుందని ఆయుర్వేదం చెబుతుంది. తులసికి అనేక ఔషధ గుణాలున్నాయి. ఇది మీ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది, దగ్గును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

# హనుమాన్ దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజ





ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 01(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలో సమీప తాసిల్దార్ కార్యాలయం సమీపాన. భక్త ఆంజనేయస్వామి ఆలయంలో గణేష్ నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మహిళలు మరియు సతీపతులు భారీ ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పుత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పూజా కార్యక్రమానికి హాజరై గణపతి మహారాజ్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకున్నారు అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు కార్యక్రమంలో ఎస్సై తో పాటు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఇన్చార్జి తాసిల్దార్ సంతోష్ రావు పాటు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది మండల సమైక్య సభ్యులు మరియు సిబ్బంది మండల పరిషత్ కార్యాలయం అధికారులు సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# కొమిర. హనుమాన్ దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం కుంకుమ పూజ





ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 01(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పెద్ద కొమిర భక్త ఆంజనేయస్వామి ఆలయంలో గణేష్ నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మహిళలు మరియు సత్యనారాయణ వ్రతానికి సతీపతులు భారీ ఎత్తున పాల్గొని సత్యనారాయణ వ్రతం ఆచరించారు అదేవిధంగా అధికంగా భక్తులు కుంకుమ పూజ కార్యక్రమం కూడా నిర్వహించారు పూజ అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్త ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొత్త రెడ్డి వెంకటరెడ్డి గణపతి విగ్రహ దాత తోటపల్లి రాజేశం కుటుంబ సభ్యులు మరియు ధర్మకర్తలు లింగాల గోపాల్ రెడ్డి. తోపాటు కొత్తిరెడ్డి రాజిరెడ్డి మహిళా భక్తులు పాల్గొన్నారు

# సెంట్రల్ గ్రౌండ్ వాటర్ సంస్థలో పనిచేసే ఉద్యోగ విరమణ పొందిన రవీందర్‌కు ఘన సన్మానం



కరీంనగర్/వీణవంక/సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్:

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధీనంలో పనిచేస్తున్న సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సంస్థలో పనిచేసి స్తున్నఉద్యోగవిరమణ పొందిన వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన కొల్లూరి రవీందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ జ్యోతి కుమార్, ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ఓబులేసు అన్నారు. కొల్లూరి రవీందర్ పదవీవిరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ దంపతులను తోటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులు పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా సంస్థలో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఉద్యోగి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఏడీ గోపాల్ రావు కరీంనగర్ జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, శ్రీరాములపేటకు మాజీ సర్పంచ్ కొల్లూరి సంధ్యబాబురావు, గుండేడు మాజీ సర్పంచ్ చికిలే లక్ష్మణరావు, రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ మాడ విజేందర్ రెడ్డి, బంధుమిత్రులు దేవునూరి కుమారస్వామి, సాంబశివరావు, శంకర్ రావు, రాజేశ్వర్ రావు, గారు, ఎడవల్లి సంజీవ రెడ్డి, రామారావు, శ్రీరామ్ సంపత్ అర్చన, శివాజీ, సంతాజీ శ్రీనివాసరావు, శ్రీరాంమూర్తి, తిరుపతిరావు, ఉద్యోగులు హాజరై ఆయన సామాజిక స్పృహను కొనియాడారు.

# రూపు నారాయణపేట పద్మశాలి కుల నూతన కమిటీ ఎన్నిక



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 01(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించుకుని ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నూతన కమిటీ నియమించుకోవడం జరిగింది నూతన కమిటీ అధ్యక్షులుగా గజ్జెలి మొండయ్య ఉపాధ్యక్షుడిగా వేముల వీరేశం కోశాధికారిగా గజ్జల్లి రాజేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం ఇచ్చిన కుల పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పద్మశాలి కులాస్తుల అభివృద్ధికి సభ్యుల సహాయ సహకారాలతో పద్మశాలి లకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వచ్చే విధంగా తప్పకుండా కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ కుల అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు అదేవిధంగా

40 సంవత్సరాల నుండి గణపతి విగ్రహ ప్రతిష్ట చేస్తు పద్మశాలి కులస్తులు

లి కుల వృత్తులు భావి తరాల పిల్లలకు సాంప్రదాయాలను నేర్పియడం వలన దేశ అభివృద్ధి అభ్యున్నతికి కృషి పట్టుదల కుల సంక్షేమ పథకాలు విషయాలు చర్చించుకోవడం అనాదిగా మా గ్రామంలో ఆనవాయితీగా వస్తూ ఉన్నదని ఆ గొప్ప సంస్కారాన్ని కుల పెద్ద మనుషులుగా మేము కాపాడడం జరుగుతుందన్నారు.రానున్న భావితరాల పిల్లలకు కులం యొక్క కట్టుబాట్లు కుల సంఘం యొక్క గొప్పతనాన్ని తెలియపరుచుటకు దోహద పడుతుందన్నారు. కులాచారాలు కుల వృత్తులు చేస్తున్న వారిని గుర్తించి వారికి పెన్షన్ వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుంది అన్నారు.కుల కట్టు బాటుకు ఎవరు ధిక్కరించిన కులం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి అందరూ ఉండాలని అన్నారు.నూతన కమిటీకి అందరూ సహాయ సహకారాలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ,గ్రామ సర్పంచి అంకం రమేష్,గజ్జేల్లి సాయిలు,కుల సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మల్కాపూర్ వినాయక మండపంలో గణపతి నవరాత్రి లో దీపార్చన



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గణపతి నవరాత్రోత్సవాల భాగంగా మల్కాపూర్ వినాయక మండపంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి బాప్పాకు భక్తులు సహస్ర దీపాలంకరణ చేసి ఆరాధన నిర్వహించారు. సాయంత్రం శోభాయమానంగా వెలిగిన వెయ్యి దీపాల కాంతిలో మండపం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

ఈ సందర్భంలో భక్తులు 58 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించి వినాయకుని ఆశీస్సులు పొందారు. స్థానిక మహిళా భక్తులు, యువత, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని సాంప్రదాయ భక్తి గీతాలు పాడుతూ గణపతి నామస్మరణలో మునిగిపోయారు.భక్తుల ఉత్సాహం, మండపం చుట్టూ వెలిగిన దీపాల వెలుగులు, వినాయకుని ఆభరణాల అలంకరణ %-% ఇవన్నీ కలిసి వాతావరణాన్ని మరింత పవిత్రంగా తీర్చిదిద్దాయి. నిర్వాహకులు ఈ కార్యక్రమాలు ప్రతి రోజూ ప్రత్యేకంగా కొనసాగుతాయని, భక్తుల సహకారంతో ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.

# చిట్టి బోతుల వెంకయ్య లక్ష్మీ దంపతుల జ్ఞాపకార్థం వనవాసి కి అరక్వింటా బియ్యం వితరణ



భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 1/ అక్షరం న్యూస్/ చిట్టి బోతుల వెంకయ్య లక్ష్మీ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు వేణుగోపాల్ (ప్రధానోపాధ్యాయులు)

వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యార్థి నిలయమునకు అరక్వింటా బియ్యం మరియు విద్యార్థులకు ఒక పూట భోజనం పండ్లను ఏర్పాటు చేశారు. దాతలు గత కొద్ది సంవత్సరములు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వనవాసి కి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూ గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకు తోడ్పాటును అందిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యార్థి నిలయం ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశా లత కార్యదర్శి జవ్వాది మొరళీ కృష్ణ ఉపాధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్ సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద బజార్ హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వర్తక సంఘం నాయకులు



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 1 (అక్షరం న్యూస్): గణేష్ నవరాత్ర ఉత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పెద్ద బజార్ హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమము వర్తక సంఘం అధ్యక్షులు పుల్లూరి వేణుగోపాల్ మరియు పాలకవర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు, భక్తులు, సిరిసిల్ల పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌కి సన్మానం



కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్)

యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా నియమితులైన ముక్కెర సతీష్ కుమార్ ను సోమవారం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారికి పార్టీ లో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. అలాగే సోషల్ మీడియాలో నిత్యం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృధి ప్రజల వద్దకు చేరేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు, కిమ్ ఫహద్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్ళపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, మొహమ్మద్ అజీమ్, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్ గౌడ్, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, కరీంనగర్ మండల ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుంది

**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 01 ( అక్షరం న్యూస్) తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని అమరవీరుల స్థూపాన్ని బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాళేశ్వరం జలాలతో శుద్ధి చేసి పిసి గోస్ కమిటీ ఇచ్చిన కాళేశ్వరం రిపోర్ట్‌ను దహనం చేసి కాంగ్రెస్ కు వ్యతిరేక నినాదాలు చేశారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి మోటార్లతో నీటిని ఎత్తిపోశామని కాళేశ్వరం కూలితే నీళ్ళెలా వచ్చాయని మండిపడుతూ హామీలు ఇవ్వకపోగా బీఆర్ఎస్‌పై బురదచల్లే రాజకీయాలు కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలంటూ మండిపడ్డారు.రైతులపై చింతశుద్ధే ఉంటే రాష్ట్రంలో యూరియా కొరతను తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

బిసింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం గా మోకాళ్ల తిరుమలరావు బాధ్యతల స్వీకరణ.బి

# అభినందనలు తెలిపిన.. సింగరేణి సంస్థ సి అండ్ ఏండి ఎన్ బలరామ్



బెల్లంపల్లి, సెప్టెంబర్ 1 సింగరేణి సంస్థలో ఈ అండ్ ఎం డైరెక్టర్ గా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం ముందుగా ఆయన సంస్థ సి అండ్ ఎం ఎన్.బలరామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సి అండ్ ఎండి ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో ఈ శాఖ ఎంతో కీలకమైన పాత్ర కలిగి ఉందని, ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పూర్తి పని గంటలు యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్, థర్మల్ ప్రాజెక్టులతోపాటు ఇతర రంగాల్లోకి విస్తరిస్తోందని, ఈ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు.తనపై నమ్మకం ఉంచి సంస్థలో ఉన్నత స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి మోకాళ్ల తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ లక్ష్యాలకు కట్టుబడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ శాఖ సమర్థంగా పనిచేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా గిరిజనుల్లోని కోయ తెగ కు చెందిన అధికారికి డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి ఎస్సై దీకొండ రమేష్



ఓదల/ పెద్దపల్లి సెప్టెంబర్ 01(అక్షరం న్యూస్)
గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మానేరు పరివాహక ప్రాంత ప్రజలు మరియు మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా గణపతి నవరాత్రుల సందర్భంగా మండపాల కాడ విద్యుత్తు షార్ట్ సర్కిల్ అయ్యే ప్రమాదం ఉందని భక్తులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగాసోమవారం అక్షరం ప్రతినిధులతో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా గణపతి మండపాల దగ్గర విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా భారీ వర్షాలకు రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నిండి నీటిని కిందికి వదిలే అవకాశం ఉందని అందుకోసం మానేరు పరివాహక ప్రాంతం గ్రామాలు గుండ్లపల్లి కనగర్తి మడక పోత్కపల్లి రూప్ నారాయణపేట్. ఇందుర్తి గుంపుల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానేరు పరివాహక ప్రాంతాలకు గొర్ల కాపర్ల దారులు పశువుల కాపర్ల దారులు అదేవిధంగా రైతులు వెళ్లకూడదని అన్నారు అదేవిధంగా వర్షాల వల్ల గ్రామాలలో శిథిలవస్తులో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని వారిని సురక్షిత ఇళ్లల్లోకి చేర్చాలని అదేవిధంగా వరద ప్రభావ ప్రాంతాలు గూడెం సబ్స్టేషన్ దగ్గర నక్కల ఒర్రె వాగు. అదేవిధంగా ఓదెల నుండి కొలనూరు కు వెళ్లే రహదారి కొలనూరు రైతు వేదిక సమీపంలో ఉధృతంగా ప్రవశించే ప్రమాదం ఉందని ప్రజలంతా వీటిపై అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా రైల్వే అండర్ బ్రిడ్జిలు ఓదెల ఉప్పరపల్లి రైల్వే అండర్ పెడ్జిలు నీటితో నిండిపోయే ప్రమాదం జరిగే ప్రమాదం ఉంది కాబట్టి వాటిని గమనించి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా గ్రామాలలో ఇంటి గోడలు పూర్తిగా నానిపోయి కరెంటు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ఇనుప తీగలపై బట్టలు ఆరేసే క్రమంలో జాగ్రత్తగా ఉండాలని రహదారుల వెంట వెళ్లే వాహనదారులు నీటి ప్రవాహం ఎక్కువ ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున గమనించి ప్రయాణం చేయగలరని అత్యవసరం అయితేనే తప్ప బయటకు వెళ్లకూడదని అదేవిధంగా రైతులు కరెంటు బావుల కాడికి వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని కరెంటు డబ్బాలకు కరెంటు వచ్చి ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాటిపై జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా గ్రామాలలో ఇనుప పోల్ లకు కరెంటు వచ్చే అవకాశం ఉన్నందున చాలా జాగ్రత్తగా వాటికి దూరంగా ఉండాలని అన్నారు అదేవిధంగా గ్రామాలలో ఎక్కడ ప్రమాదవ స్థాయి వరదలు వచ్చే అవకాశం ఉన్న ఆ ప్రాంతాలలో పర్యవేక్షిస్తున్నామని ఎప్పటికప్పుడు వర్షం ప్రభావాన్ని వంచన వేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందుకు వెళ్తున్నామని ప్రజలంతా ఇది గమనించి జాగ్రత్తగా ఉండాలని ఎస్సై దీకొండ రమేష్ తెలియజేశారు..

# డబుల్ గృహాలలో పడకేసిన పారిశుద్ధ్యం







- **రక్షణ లేని మంచినీటి పథకం.....!**
- **సెప్టిక్ ట్యాంకులు నిండి నీళ్లు బైటకి వచ్చి దుర్వసన ఆ నీటిలోనే త్రాగు నీటి పంపులు**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 1 /అక్షరం న్యూస్ : పట్టణంలోని ఏ ఏం సి కాలనీ వద్ద ఇటీవల ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసరాలలో పారిశుధ్యం పడకేయడంతో ఎక్కడపడితే అక్కడ మురుగునీరు చేరి దోమలు శైర్విహారం చేయడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయి.ఒక పక్క పారిశుధ్య సమస్యలతో అవస్థలు పడుతుంటే మరోపక్క ఇటీవలే ప్రారంభించిన మిషన్ భగీరథ మంచినీ ట్యాంకు రక్షణ లేకుండా భుమట్టానికే ఉండడంతో ట్యాంక్ పైన ఉన్న నీరు ట్యాంకులో చేరడంతో పాటు మందుబాబులకు సిట్టింగ్ అడ్డాగా మారడంతో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభిస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మాత్రం దానికి పూర్తి విభిన్నంగా అపరిశుభ్రత నీళ్లను తాగాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఓ పక్క పూర్తి స్థాయిలో రోడ్లు డ్రైనేజీ లేక చెత్తాచెదారం బురదతో నిండిపోతుంటే మరోపక్క తాగే నీళ్లు కూడా కలుషితం అవుతుండడంతో ఈ ఇళ్లలో ఎలా జీవించాలని లబ్దారులు తమ గోడును వెలబోసుకుంటున్నారు. డబుల్ ఇళ్ల నిర్మాణంలో సరైన యుహాన్ని పాటించని ఫలితంగా ప్రారంభించిన మూడు నెలల్లోనే సెప్టిక్ ట్యాంకులు నిండిపోవడంతో బయటికివచ్చిన మురుగు నీటిలో త్రాగు నీటి పంపులు ఉండటం తో కొత్త సమస్యలు తలెత్తే పరిస్థితి కనపడుతున్నాయి. అనేక రకాల సమస్యల నిలయంగా డబుల్ బెదురూమ్ లు తయారయ్యాయని స్పష్టంగా కనిపిస్తుంది. ఇకనైనా పంచాయతీ అధికారులతో పాటు మిషన్ భగీరథ అధికారులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఆవాసాలలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తుంది.

## గిరిజనుల భూ సమస్య పరిష్కారానికి కృషి

- **భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ**
- **సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ప్రారంభం**



భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 1 /అక్షరం న్యూస్ : ఏజెన్సీ ఏరియా పరిధిలో భూములు మరియు పంటలు సాగు చేసుకుంటున్న గిరిజనులు మరియు గిరిజన రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించి వారికి సత్వరమే న్యాయం జరిగేలా కృషి చేస్తానని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ఠ అన్నారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు గిరిజనుల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ కార్యాలయం లోనీ తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను మరియు రికార్డులను పరిశీలించి తప్పనిసరిగా దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కరిస్తానని ఆయన అన్నారు. మణుగూరు మండలంకు చెందిన దుర్గ చిక్కుడు గుంట గ్రామానికి భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన ఉషారాణి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించుట కొరకు, రామానుజవరం గ్రామానికి చెందిన నరసయ్య తన పొలం చుట్టూ కంచి వేశారని హద్దులు కొలిచి తన పొలం తనకు ఇప్పించుట కొరకు, కర్నే బాబురావు మణుగూరు ఓపెన్ కాస్ట్ లో తన భూమి తీసుకున్నారని తనకు తగిన న్యాయం చేయుట కొరకు, అశ్వాపురం మండలం చెందిన వీరయ్య తన భూమికి కొత్త పట్టేదార్ పాస్ పుస్తకం ఇప్పించుట కొరకు, చర్ల మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన కనుమూరి తులసిదేవి తన భూమికి కొత్త పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించుట కొరకు, భద్రాచలం మండలం చెందిన గార్లపాటి శాంతారావు తన తల్లిదండ్రులు భూమిని సాగు చేయనివ్వకుండా తనపై కేసులు పెడుతున్నారని తనకు తన భూమి ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర, ఏవో రాజేంద్రనాథ్ మరియు దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## 6న గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి

**-హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు చేపూరి శ్రీనివాస్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 1 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈనెల 6వ తేదీ శనివారం రోజున గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు చేపూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం శనివారం ఆరవ తేదీన జరుపుకోవాలని ఆదివారం చంద్రగ్రహణం ఉండటంతో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయడం జరగదని అన్నారు. పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని తొమ్మిది రోజులు వినాయక పండుగ జరుపుకొని అనంత చతుర్థి రోజున వినాయక నిమజ్జనం చేయాలని ఆయన పేర్కొన్నారు. గత 50 సంవత్సరాల నుంచి సిరిసిల్లలో అనంత చతుర్థి రోజునే వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు మెరుగు సత్యనారాయణ, గాజుల వేణు, గుడ్ల శ్రీధర్, బైరగోని వెంకన్న గౌడ్, వేద పండితులు రేపాక రాజు శర్మ, ఆడెపు హరీష్ పంతులు పాల్గొన్నారు.

## యూరియా కోసం" రైతన్న"లు పడిగాపులు



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 01: రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం వద్ద యూరియా టోకన్ల కోసం రైతులు సోమవారం మధ్యాహ్నం వరకు రైతన్నలు పడిగాపులు పడ్డారు. ఒక లారీ లోడు యూరియా మాత్రమే రావడంతో ఎస్ఐ నరేష్ సహకారంతో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ రెడ్డి, రైతు పాస్ పుస్తకం. ఆధార్ కార్డు జిరాక్స్ లతో ఒక్కొక్క రైతుకు ఒక యూరియా బస్తా ఇచ్చేటట్లు మాత్రమే టోకన్లు అందజేశారు. దీంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తు వెళ్లిపోయారు

## తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం

- **కాళేశ్వరంపై అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్**
- **యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**
- **టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి**



కరీంనగర్/ చిగురు మామిడి/ సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్
కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ చిన్న ములకనూర్ గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలోని నీళ్లను, నిధులను సమైక్యవాదులు దోచుకున్న పరిస్థితులలో నుండి, అమరుల త్యాగాల ఫలితాలు, కెసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రాంత రైతాంగ బాధలను తీర్చడానికి గొప్ప సంకల్పంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న దుష్ట ప్రయత్నాలను నిరసిస్తూ చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లిని ప్రార్థించారు. గడిచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో రైతులు ఎన్నడూ కూడా యూరియా కొరకు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించలేదని, ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల వల్లనే యూరియా కొరకు అన్నదాతలు అగచాట్లు పడుతున్నారని, యూరియా కొరకు టిఆర్ఎస్ కార్యకర్తలే చెప్పులు క్యూ లైన్ లో పెడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారని, కానీ రైతులే గంటల తరబడి వేచి ఉండలేక చెప్పులను క్యూ లైన్ లో పెడుతున్నారని కానీ కొంతమంది కాంగ్రెస్ నాయకులు రైతులను అగౌరవపరుస్తున్నారని ఆయన తెలిపారు. కెసిఆర్ ముందు చూపు వల్ల గడిచిన పది సంవత్సరాలలో ఎన్నడూ యూరియా కొరత లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ జంగ రమణారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాంబారి కొమురయ్య, మాజీ అధ్యక్షుడు కృష్ణమాచారి, పెసరి రాజేశం, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, బుర్ర తిరుపతి, యూత్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, జిల్లెల్ల నాంపల్లి, గీట్ల తిరుపతిరెడ్డి, సాగర్ రెడ్డి, పాల్గొన్నారు.

## విరమణ ఉద్యోగానికి తప్ప సామాజిక సేవకు కాదు

**ఐ టి సి ఉద్యోగిగా పదవి విరమణ పొందిన కార్మికుడికి ఘన సత్కారం**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 1 /అక్షరం న్యూస్ : పదవి విరమణ పొందటం అనేది కేవలం వృత్తికే తప్ప సామాజిక సేవకు కాదని పదవి విరమణ పొందిన అనంతరం విశ్రాంత జీవితంలో అనేక రూపాలలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి తమ జీవితాన్ని సార్ధకతం చేసుకోవాలని కార్మిక సంఘం నాయకులు షేక్ అజీమ్, గోనె రామారావు జి ఆర్ కే రెడ్డి అన్నారు సోమవారం ఐటీసీ పి ఎస్ పి డి లో పదవి విరమణ పొందిన ఎం హేమాంబరావు నీ 2006 పర్మనెంట్ ఉద్యోగుల సంఘం తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ పొందే కార్మికులను సత్కరించి వారు చేసిన సేవలను గుర్తు చేసుకోవటం కార్మిక ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. పదవి విరమణ పొందిన కార్మికులు ఎంత కాలం మన పనిచేసే కంపెనీ తో అదేవిధంగా తోటి కార్మికులతో ఏ సంబంధం లేనట్టుగా వ్యవహరించకూడదని వారి సలహాలు సూచనలు అందిస్తూ నూతనంగా ఉద్యోగం పొందిన కార్మికులకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. ఇంతకాలం ఒకే కుటుంబాల కలిసి పనిచేసిన మనలో ఒకరు వైసిరీత్యా పదవి విరమణ పొందినప్పటికీ ఆ కుటుంబాలతో మనకున్న సత్సంబంధాలను కొనసాగిస్తూ కార్మికులందరికీ ఒకే కుటుంబం గా నిలవాలని కోరారు. అనంతరం పదవీ విరమణ పొందిన హేమబరావు దంపతులను కార్మికులందరూ శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పత్తి కోటిరెడ్డి పివి రమణ కే రమేష్ రాము సూరిబాబు శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి రాజబాబు శ్రీనివాస్ రామకృష్ణ తోపాటు 2006 బ్యాచ్ కి చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## హెచ్ సి ఏ .. లీక్స్.. మ్యాచ్లో ..ఏజెన్సీ. ముగ్గురు...చిచ్చర పిడుగులు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 1 /అక్షరం న్యూస్ : పట్టణంలో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న ముగ్గురు క్రీడాకారులు, అండర్ 14 క్రికెట్ హెచ్ సి ఏ హైదరాబాదులో నిర్వహించిన. క్రికెట్ లీక్స్ లో ప్రతిభ ను చాటారు పట్టణానికి చెందిన ప్రసన్నకుమార్,75 బంతుల్లో 79 రన్స్ చేసి టీం గెలుపుకి కీలక పాత్ర వహించాడు మరొక క్రీడాకారుడు ,చంద్ర 8, ఓవర్లు వేసి 32 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీసి జట్టు విజయానికి కారకుడు అయ్యాడు పట్టణానికి చెందిన మరొక ప్రేమ్ సింగ్ క్రీడాకారుడు 6 ఓవర్లు వేసి18 రన్స్ ఇచ్చి మూడు వికెట్లు తీసి జట్టు విజయానికి తోడ్పడ్డాడు అలా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో చేతన్ బెస్ట్ క్రికెట్ అకాడమీ లో శిక్షణ పొందిన ఈ ముగ్గురిని, మరియు వీరికి శిక్షణ ఇచ్చిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల శరణ్ తేజ ను పలువురు అభినందించారు

## రైతులకు మద్దతుగా రాస్తారోకలో సిపిఎం పార్టీ



మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 1/అక్షరం న్యూస్ :–కేసముద్రం మండల కేంద్రంలో యూరియా బస్తాల కోసం రైతులు రహదారిపై రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించడ మైనది రైతులకు మద్దతుగా రాస్తారోకోలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని వారాల నుంచి రైతులు వేసిన పంటలకు సకాలంలో యూరియా బస్తాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అనేకమార్లు రాస్తారోకోలు చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్నం పెట్టే రైతన్నలను పట్టించుకోవడం లేదని రోడ్డుపై యూరియా కోసం రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా రైతుల ధర్నా వద్దకు సీఐ సర్వయ్య తాసిల్దార్ దామోదర్ చేరుకొని రైతులను సముదాయించి మాట్లాడుతూ ఇకముందు మీ మీ గ్రామాలలో ఈవో ద్వారా గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా రైతు ఆధార్ కార్డు పట్టాపాస్ బుక్ ద్వారా ఆయా గ్రామాలలో పోలీసుల ఆధ్వర్యంలో యూరియా పంపిణీ సరఫరా చేస్తామని హామీ ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జయరాజు మాట్లాడుతూ రెండు మూడు రోజులలో యూరియా బస్తాలు రాణియెడల మండల వ్యాప్తంగా రైతులందరినీ ఏకం చేసి ఉద్యమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో రైతులు సాంబయ్య,సునీల్,వెంకన్న, లక్ష్మి,జగన్,శ్రీను, లచ్చు, హరియా,బిచ్చాలి, బీమా, లక్ష్మి నరసింహ వెంకయ్య రాజు,రవి,రమేష్,కోమల, వెంకటేశ్వర్లు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## రష్యా చమురుతో భారత్ వ్యాపారం

- పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం
- మరోమారు నోరుపారేసుకున్న నవారో

వాషింగ్టన్,సెప్టెంబర్1 అక్షరం న్యూస్ :

అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశంలోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమయ్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు–కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు– రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు– భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకుంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా

చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది. మీకు భారత్ నుంచి ఇంధనం, రిఫైన్స్ ఉత్పత్తులు కొనటం ఇబ్బందిగా ఉంటే మానుకోమని యూరప్, అమెరికాకు సూటిగా చెప్పేశారు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్. ఇష్టం లేనప్పుడు వదిలేయచ్చుగా అంటూ యూఎస్, యూరప్ తీరుపై కామెంట్ చేశారు. అయితే భారతదేశంలోని రాజకీయ విశ్లేషకులు నవారో కామెంట్స్ తొందరపాటు– వ్యాఖ్యలంటూ ఖండిస్తున్నారు. ఈ పరిస్థితులు యూఎస్ భారత్ స్నేహబంధానికి బీటలు వారేలా చేస్తున్నాయని అంటున్నారు.

## అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

- విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత
- మరో 1500 మంది వరకు క్షతగాత్రులు

కాబూల్,సెప్టెంబర్1అక్షరం న్యూస్ :

అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు– ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్ఘానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు– తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు– వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు– అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు– సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్ఘానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తాం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /సెప్టెంబర్ 1 /అక్షరం న్యూస్ : గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే ఆదివాసి గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి అన్ని గుర్తింపు పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి,తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ ,అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూసమస్యలు,కిరాణాషాపులు ,ఫ్యాన్సీ స్టోర్లు రుణాల కొరకు, సోలార్ విద్యుత్ కనెక్షన్ ద్వారా కరెంటు, బోరు మోటారు ఇప్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ ప్రోత్సాహాల కొరకు ,గిరిజన రైతులకు రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అశ్వరావుపేట మండలం కేశప్పగూడెం గ్రామానికి చెందిన బేతి రాజమ్మ మరియు గ్రామస్తులు సోలార్ ద్వారా కరెంట్ లైన్ లైన్ ఇప్పించుట కొరకు, చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందినకృష్ణవేణి ఫ్లోర్ మిల్ పెట్టుకోవడానికి రుణం ఇప్పించుట కొరకు, కరకగూడెం మండలంకు చెందిన అరుణ జీవనోపాధి కొరకు ఆర్థిక భృతి ఇప్పించుట కొరకు, మణుగూరు మండలంకు చెందిన బాబురావు చేనేత మగ్గాలు ఇప్పించుట కోరకు, బూర్గంపాడు మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు అంగనవాడి మరియు జిపిఎస్ పాఠశాల ఏర్పాటు కొరకు, కామేపల్లి మండలం గోవిందరాల గ్రామానికి చెందిన రవికుమార్ డ్రోన్ కెమెరా ఇప్పించుట కొరకు, దమ్మపేట మండలం పార్కల గండి గ్రామానికి చెందిన వెంకయ్య తమ పొలంలో సోలార్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, చర్ల మండలంకు చెందిన గిరిజన మహిళలు ఎంఆర్ఎఫ్ పాఠశాల భవనానికి భూమి దానం చేశామని ఆ పాఠశాలలో జీవనోపాధి కొరకు టెంపరరీ ఉద్యోగాలు ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో దాదాపు 160కి పైగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకంగా ఆన్లైన్లో నమోదు చేసి, విడతల వారీగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్,ఏ డీఎం హెచ్ ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు,ఏడి అగ్రికల్చర్/ఎస్ ఓ భాస్కర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్,డిటి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ,ఇతర శాఖల సిబ్బంది ప్రమీల బాయ్, నరేందర్, చలపతి, జోగారావు, మోహన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల అనుభవం

- చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు
- హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి
- ఉమ్మడి ఎపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం
- అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు



అమరావతి,సెప్టెంబర్1అక్షరం న్యూస్ :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకోవాల్సిందే. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు ÷రిదటిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.. తెలుగు రాష్ట్రాల ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అభినందనలు తెలిపారు.

30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ–, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిందని పేర్కొన్నారు లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో

హైటెక్ సిటీ– నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ– రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు– ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు– అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..


## ఘాటిలో అనుష్కది ఘాటైన పాత్ర

**చిత్ర ప్రమోషన్‌లో దర్శకుడు క్రిష్**



అనుష్క చాలా స్వీట్ అని అందరికీ తెలుసు. కానీ, ఆమె ఈ 'ఘాటి'లో చాలా ఘాటుగా ఉంటుందని దర్శకుడు క్రిష్ అన్నారు. 'కొన్ని కథలు చాలా సహజంగా.. పచ్చిగా.. పేలడానికి సిద్ధంగా ఉన్నట్లు- ఉంటాయి. ఈ 'ఘాటి' అలాంటి కథే. ఇందులో అనుష్క నట విశ్వరూపాన్ని చూస్తారని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నారు. ఆయన దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి సంయుక్తంగా నిర్మించారు. విక్రమ్ ప్రభు, జగపతిబాబు, చైతన్య రావు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈనెల 5న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి మాట్లాడుతూ.. 'తూర్పు కనుమలు.. అందులోని పర్వత శ్రేణులు.. అక్కడున్న తీవ్రమైన భావోద్వేగాలు.. చాలా గట్టి మనుషులు.. గొప్ప మనస్తత్వాలు.. ఇవన్నీ కలగలిపి ఓ మంచి కథ చెప్పడానికి ఈ సినిమాతో నాకు అవకాశం దొరికింది. ఈ ప్రపంచాన్ని నాకు తొలుత పరిచయం చేసింది రచయిత డా.చింతకింద శ్రీనివాసరావు. ఆ తర్వాత దీంట్లో శీలావతి లాంటి బలమైన పాత్ర దొరికింది. దాన్ని అనుష్క పోషించింది. ఆమె గతంలో నా 'వేదం' చిత్రంలో సరోజ పాత్రలో నటించారు. స్వీటీ ఈ కథ విన్న వెంటనే 'ఇది గొప్ప అడ్వెంచరస్ సినిమా.. చాలా సవాళ్లతో కూడుకుని ఉంటుంది.. కచ్చితంగా చేద్దామని చెప్పింది. ఇప్పటి దాకా ఆమె చేసిన సినిమాల్లో అత్యుత్తమ నటన కనబర్చిన పాత్రిదే. థియేటర్లలో ఈ చిత్రం చూశాక ప్రేక్షకులూ ఇదే మాట చెప్తారు. గంజాయి నిర్మూలనకు రెండు తెలుగు ప్రభుత్వాలు గట్టిగా కృషి చేస్తున్నాయి. ఉక్కుపాదం మోపుతున్నాయి. ఆ ప్రయత్నాలకు మా ఈ చిత్రం కూడా ఓ ఊతమవుతుందని నమ్ముతున్నాం అన్నారు. సినిమా కూడా అంతే సందేశాత్మకంగా ఉంటుంది. దీన్ని పూర్తిగా రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించారు. ఈ చిత్ర ప్రయాణాన్ని నేనెంతో ఆస్వాదించా. దీంట్లో నేను పోలీసు పాత్రలో కనిపిస్తానని నటుడు జగపతిబాబు అన్నారు.

## కల్కి-2కు రెండుమూడేళ్లు పట్టవచ్చు: నాగ్ అశ్విన్



'కల్కి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లను రాబట్టిన దర్శకుడు నాగ్ అశ్విన్. అయితే, ఇప్పుడు ఈ సినిమా సీక్వెల్‌కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 2024 జూన్ నెలలో విడుదలైన 'కల్కి' లో ప్రభాస్ ప్రధాన పాత్రల్లో నటించగా.. బాక్సాఫీస్ వద్ద దుమ్ము లేపింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ పవర్ ను విశ్వవ్యాప్తంగా మరోసారి చాటి చెప్పింది. ఈ భారీ విజయంతో సినిమా అభిమానులందరి దృష్టి ఇప్పుడు 'కల్కి 2' పై పడింది. తాజగా ఓ పోడ్కాస్ట్‌లో పాల్గొన్న నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. 2025 చివర్లో 'కల్కి 2' షూటింగ్ ప్రారంభించాలని అనుకున్నట్లు- ఆయన అన్నారు. అయితే, ఇందులో చాలా అంశాలు కలసి రావాల్సి ఉంది. ముఖ్యంగా సినిమాలోని నటులందరి షెడ్యూల్స్ కుదరాలి. అలాగే ఇప్పటికే ప్రీ-విజువలైజ్ చేసిన యాక్షన్ సన్నివేశాలు చాలా పెద్దవి కాబట్టి మరింత సమయం పడుతుంది. ప్రస్తుతానికి ఖచ్చితమైన సమాధానం చెప్పలేను. ఆర్టిస్టులందరూ అందరూ బిజీగా ఉన్నారు అని అన్నాడు. అలాగే షూటింగ్ కంటే పోస్ట్ ప్రొడక్షన్ మరింత సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మరో 2 లేదా 3 సంవత్సరాల్లో సినిమా పూర్తవుతుందని అనుకుంటున్నానని భారీ బాంబ్ పేల్చాడు. అప్పటివరకు అభిమానులు ఓపిక పట్టాలి అంటూ నాగ్ అశ్విన్ స్పష్టం చేశారు. 'కల్కి 2898 ఆఉ'లో ప్రభాస్, దీపికా పదుకోనతో పాటు- బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్, తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్ లు కీలక పాత్రల్లో కనిపించారు.

# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో డ్రాగన్

### హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ ఫిక్స్



జూనియర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం స్పీడ్ గా జరుపుకుంటోంది. అయితే ఇందులో ఎవరు హీరోయిన్ అనే ప్రశ్న అందరిలోనూ ఉంది. ఈ మధ్య ఓ పేరు బాగా వినిపిస్తోంది. కానీ ఆమెనే తీసుకుంటున్నారా లేదా అనేది ఒక సస్పెన్స్. దానికి నిర్మాత క్లారిటీ- ఇచ్చేశాడు. ప్రస్తుతం తమిళ హీరో శివకార్తికేయన్ హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా వస్తున్న మూవీ మదరాసి.



సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఈవెంట్ ను తాజాగా హైదరాబాద్ లో నిర్వహించారు. ఇందులో ప్రొడ్యూసర్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణి వసంత్ హీరోయిన్ అంటే ఆమె గురించి తాను ఎంక్వయిరీ చేసినట్టు- తెలిపాడు. ఆమె గురించి తనకు షాకింగ్ విషయాలు తెలిశాయన్నాడు. రుక్మిణి వసంత్ ఇప్పుడు మామూలు హీరోయిన్ కాదు. ఆమె చేతిలో వరుసగా పెద్ద సినిమాలే ఉన్నాయి. కాంతార-2 సినిమాలో ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. ఆ తర్వాత టాక్సిక్ లో కనిపించబోతోంది. అలాగే ఎన్టీఆర్ సినిమాలోన ఆమెనే హీరోయిన్ గా చేస్తోంది. ఈ మూవీ తర్వాత ఫుల్ బిజీగా గడపబోతోంది అంటూ తెలిపాడు. దీన్ని బట్టి ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాలో కచ్చితంగా రుక్మిణి వసంత్ ను ఫిక్స్ చేశారని తేలిపోయింది. ఆమె పేరు చాలా కాలంగా వినిపిస్తోంది. కానీ మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. ఇప్పుడు నిర్మాత స్వయంగా చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చేసింది. దీనిపై త్వరలోనే అఫీషియల్ ప్రకటన కూడా రాబోతోందంట. రుక్మిణి వసంత్ ప్రస్తుతం సౌత్ లో పెద్ద సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది. ఆమె ఎన్టీఆర్ సరసన సూపర్ గా సెట్ అవుతుందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన బాక్సింగ్ మ్యాచ్

### 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్

క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్?గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్?లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్? మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్?లో బాక్సింగ్? రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్. బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకెక్కించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు. ఈ గేమ్?లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు. 1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్?లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు. ఒకొకటిగా రౌండ్స్? పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హెూరాహెూరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ



నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్? రెస్ట్? తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్?ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు. జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు. ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరాడటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్?గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.

# ఇక ఏడాదికో సినిమా చేస్తా

### ఘాటీపై రానాతో ఇంటర్వ్యూలో అనుష్క

ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పించగలిగిన అనుష్క ఇప్పుడు 'ఘాటీ-' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు. ఆంధ్రా- ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ-' నిలుస్తుంది. ఇందులోని వయోలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తిండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'షీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుందని చెప్పారు. ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోందని రానా అడగ్గా దానికి స్వీటీ- నవ్వుతూ బదులిచ్చారు. మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. మా ఇళ్లలో జరిగే పెళ్లిలకు కూడా వెళ్లడం లేదు. అందరూ ఎప్పుడు కనిపిస్తావ్ అని అడుగుతున్నారు. త్వరలోనే కనిపిస్తానని చెప్పారు. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పుడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీ-వలే చెప్పిన విషయం తెలిసిందే.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609